


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 265 • పేజీలు : 8 • సోమవారం 17 జూన్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## దేశ రాజధానిలో



# నీటి సంక్షోభం

- నగరానికి వచ్చే ప్రధాన పైపులైన్లకు పహారా
- రోజుకు 70 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత
- నగరంలోని చాలా ప్రాంతాలు తీవ్ర ఎద్దడి..
- సంక్షోభం మరింత తీవ్రతరమవుతుందని ప్రజల ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 16: దేశ రాజధాని నీటి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. యమునాకు ప్రవాహం తగ్గడంతో నగరానికి నీటి ఇబ్బందులు తప్పడం లేదు. ఇదే సమయంలో నీటి సరఫరా వ్యవస్థను దుండగులు ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం మిగతా 7లో



## నేడు పోలవరం ప్రాజెక్టు

# సందర్శన

- ప్రాజెక్టు వద్ద పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్టు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

జంగారెడ్డిగూడెం, జూన్ 16 (ఆంధ్రపత్రిక): ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్న నేపథ్యంలో ప్రాజెక్టు వద్ద పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్టు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సీఎం.. పోలవరం పర్యటన మిగతా 7లో

## టెర్రరిజంపై

# ఉక్కుపాదం

- ఉగ్రవాదం అణచివేతను వేగవంతం
- అధికారులుకు మార్గదర్శకాలు జారీ
- సమావేశంలో అజిత్ దోవల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది
- సమీక్షలో అమిత్ షా



న్యూఢిల్లీ, జూన్ 16: జమ్మూకశ్మీర్‌లో వరుసగా చోటుచేసుకొంటున్న ఉగ్ర ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. టెర్రరిజంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి శాంతిభద్రతల పరిస్థితిపై కేంద్ర హెూంశాఖ మంత్రి మిగతా 7లో

## భాగస్వామ్య పార్టీల సాయంతో ప్రధాని పదవి

### తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్



చెన్నై, జూన్ 16: లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎనిమిదిసార్లు తమిళనాడుకు వచ్చి సాధించుకున్న ఇమేజ్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక్క స్వీట్ బాక్స్‌తో ముక్కలు చేశాని సీఎం ఎంకే స్టాలిన్ అన్నారు. కోయంబత్తూరులో డీఎంకే పార్టీ ఏర్పాటు చేసిన లోక్‌సభ ఎన్నికల 'విజయ ర్యాలీ' సభలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. "లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మిగతా 7లో

# భారీ డీల్




న్యూఢిల్లీ,జూన్ 16:భారత ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ పలు కొత్త ప్రాజెక్టులతో దూసుకెళ్తోంది. తాజాగా స్వీడన్ రిటైలర్ ఐకియా నుంచి 100 మిలియన్ డాలర్ల (రూ.850 కోట్లు) డీల్‌ను దక్కించుకుంది. హెచ్‌సీఎల్, క్యాప్ జెమినీ, డీఎక్స్‌సీ వంటి బడా కంపెనీలను దాటుకుని ఈ భారీ డీల్‌ను సొంతం చేసుకుంది. ఈ ఐదేళ్ల ఒప్పందం ప్రకారం.. ఇన్ఫోసిస్ 1,70,000 మంది ఉద్యోగులకు సర్వీస్ డెస్క్, సర్వీస్ నౌ ఆధారిత ఎంటర్‌ప్రైజ్ సర్వీస్ మేనేజ్మెంట్, ఐటీ సర్వీసెస్ మేనేజ్మెంట్‌ను అందిస్తుంది. ఇన్ఫోసిస్ కన్స్యూమర్, రిటైల్, లాజిస్టిక్స్ గ్లోబల్ హెడ్, ఈవీపీ కర్మేష్ వాస్వానీ ఈ డీల్‌కు నేతృత్వం వహించారు. గత మిగతా 7లో

## మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై రాళ్ళ దాడి



మైలవరం, జూన్ 16: (ఆంధ్రపత్రిక): ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం సాయంత్రం రాళ్ల దాడికి పాల్పడ్డారు. కారులో వచ్చిన నలుగురు వ్యక్తులు జోగి రమేష్ ఇంటి పైకి రాళ్లు విసురుతుండగా అక్కడ ఉన్న కానిస్టేబుల్ వారిని నిలువరించేందుకు ప్రయత్నించారు. అయితే అతనిపై కూడా వారు తిరగబడ్డారు. ఆ మిగతా 7లో

## త్వరలో రాజధాని

# పునర్నిర్మాణం

- 15 రోజుల్లో అధ్యయనం చేస్తాం
- పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని నిర్మాణం...
- రాజధాని తొలి దశ పనులకు రూ.48 వేల కోట్లు
- మూడు దశల్లో రూ.లక్ష కోట్ల ఖర్చు
- రాజధానిలో రోడ్లు ధ్వంసం, చోరీలపై చర్యలు తీసుకుంటాం.
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



అమరావతి, జూన్ 16 (ఆంధ్రపత్రిక): పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా నారాయణ బాధ్యతలు చేపట్టారు. వెలగపూడిలోని సచివాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఉన్నతాధికారులు, సిబ్బంది అభినందనలు తెలపగా.. రాజధాని అమరావతి రైతులు సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. "త్వరలో రాజధాని మిగతా 7లో



## ప్రజలకు అన్ని విధాలా

# అండగా ఉంటా

ప్రజా సమస్యల పరిష్కారం కోసం 'ప్రజాదర్బార్ నిర్వహించిన లోకేష్

సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేశ్ భరోసా

అమరావతి, జూన్ 16 (ఆంధ్రపత్రిక): మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటానని మంత్రి నారా లోకేశ్ మిగతా 7లో

## అన్నా క్యాంటీన్ల ప్రారంభానికి

# కసరత్తు



- హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్న టిడిపి
- క్యాంటీన్ల నిర్వహణ.. పదార్థాల ధరలు ఖరారు
- మూడు వారాల్లో ప్రారంభం
- రద్దీ ప్రదేశాల్లో క్యాంటీన్ల ఏర్పాటు

7లో



## త్యాగాన్ని పెంచడమే

# బక్రీద్

'త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజల్లో స్వార్థం, రాగద్వేషాలు ఉండకూడదు

బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు 7లో



## ఉచిత బస్సు: ముమ్మర

# కసరత్తు

ఏపీలో ఉచిత బస్సు ప్రయాణం?

ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు

తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో స్కీం అమలుపై అధ్యయన నివేదికివ్వండి: సీఎం 7లో

## తెలుగు రాష్ట్రాల్లో

# వానలే వానలు

- చురుకుగా కదులుతున్న రుతుపవనాలు
- తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు
- ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం
- గంటకు 30-40 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- వాతావరణశాఖ వెల్లడి

7లో





## ఈవీఎంలపై సంచలన

# వ్యాఖ్యలు

ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే ఎన్నికల్లో విజయం

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లను రద్దు చేయాలి: ఎలోన్ మస్క్

దేశంలోని ఈవీఎంలను 'బ్లాక్ బాక్స్'లు: రాహుల్ గాంధీ 7లో

## భక్తుల లోటుపాట్లు

# సరిచేస్తాం

- టీటీడీ ఇఓగా జే.శ్యామలరావు బాధ్యతల స్వీకరణ
- తిరుమల ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సంస్థ
- దేవస్థానానికి కార్యనిర్వహణాధికారిగా రావడం నా అదృష్టం
- మీడియా మిత్రుల సలహాలు స్వీకరిస్తా..
- టిటిడి ఇఓ శ్యామలరావు





7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# భూసార "పునరుద్ధరణ"తో మానవ మనుగడ

నేలల తీరుతెన్నులే ప్రపంచ ఆహార భద్రత ను నిర్ణయిస్తాయి. భూమి లోని సహజ పోషకాలు వ్యవసాయానికి ఆవరణ వ్యవస్థకు ఉపయోగపడుతాయి. భూసారం సకల జీవ జాతులకు ఆహారం ఆవాసాన్ని అందించి మానవ నాగరికతకు పునాదిగా నిలుస్తుంది.భూమి ప్రకృతి ప్రసాదితం భూమిని పెంచలేము ఉన్న భూమిని సంరక్షించుకుంటేనే ఆర్థిక వ్యవస్థలో సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుంది.ఎడారీకరణ వ్యవసాయ యోగ్యమైన భూమి సారాన్ని కోల్పోవడమే ఎఢారీకరణ అంటారు.ఎడారులు వేరు ఎడారీకరణ వేరు భూ క్షీణతకు మరొక రూపమే ఎడారీకరణ .మానవుని చర్యలు వాతావరణం మార్పులు కారణంగా భూమి ఉత్పాదక సామర్థ్యం తగ్గిపోవడాన్ని ఎడారీకరణగా భావిస్తారు. భూమి మనుషులకే కాక సకల జీవ జాతులకు ఆహారాన్ని ఆవాసాన్ని అందించే ఏర్పాటు ప్రకృతి చేసింది.కాలుష్యం అడవుల నరికివేత యుద్ధాలు లాంటివి ఎడారీకరణ కు దారి తీస్తున్నాయి. ఎడారీకరణ వలన భూమి నిస్సారంగా మారుతుంది. ఆహార కొరత 'నీటి కొరత 'వలసలు పేదరికం' నిరుద్యోగం పెరుగుతుంది.

**పర్యావరణ వేత్తలు ఆందోళన :** భూమిపై జనాభా రోజురోజుకు పెరుగుతోంది .పెరుగుతున్న జనం అవసరాలు తీర్చడానికి ప్రకృతి ప్రసాదించిన నిర్మిత భూ భాగంలోనే అధిక ఉత్పత్తి చేపట్టాలి .దీనికోసం భూమి శాస్త్రీయ పరిశోధనలు ఫలితాలు ఉపయోగించి అధిక దిగుబడుల కోసం రసాయనిక ఎరువులు క్రిమి సంహారక మందులు జలవనరుల వినియోగం ప్రకృతి భరించలేని స్థాయిలో పెంచుకుంటు పోతున్నాం. 2014 సంవత్సరంలో150 కోట్ల హెక్టార్ల అటవీ భూములను చిత్తడి నేలలను పంట భూములుగా మార్చివేశాం 2050 సంవత్సరం నాటి కి భూవిస్తీర్ణం 10 శాతం వరకు పడిపోతుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమి నిర్జీవమై ఎడారిగా మారుతుంది అడవులను చిత్తడి నేలను తోటలుగా' వ్యవసాయ భూములుగా మార్చడం వలన పొలాలు క్రమంగా భూసారాన్ని జీవాన్ని కోల్పోయి వ్యవసాయానికి పనికి రాకుండా పోతున్నాయి. పంటలు నిర్జీవమై భూమి ఎడారిగా మారి పోతుంది.

**ఎడారీకరణ కారణాలు :** జల వనరుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం జీవ భౌతిక 'ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోవడం వలన భూమి ఉత్పాదకత తగ్గి ఎడారీకరణ సంభవిస్తుంది. కరువులు వరదలు:ప్రకృతి విపత్తులు కూడా సహజవనరుల క్రమ క్షయానికి కారణమై నేలలను నిస్సారంగా మార్చి వేస్తున్నాయి. రసాయనిక ఎరువులు పురుగు మందుల వినియోగం విస్తృతం కావడం వల్ల నేలను గుల్ల పరుస్తున్నాయి. సహజంగా భూసారాన్ని పెంచే వాన పాములు తేనే టీగలు వంటి పంట సహాయ కారులు చనిపోతున్నాయి.వరదల సమయంలో భూమి పై సారవంతమైన మట్టి కొట్టుకుపోవడం చేత ఎడారీకరణ పెరుగుతుంది.

**పట్టణీకరణ పారిశ్రామికీకరణ:**

నేడు ప్రపంచ వ్యాప్తంగా పట్టణీకరణ 'పారిశ్రామికీకరణ వేగంగా పెరుగుతుంది.ఇది భూమి క్షీణతకు దోహధపడుతుంది.భూమి క్రమంగా ఎడారిగా మారుతుందని భూతాపం పెరిగి భూమి ఉత్పాదక సామర్థ్యం దెబ్బతిని కరువు' కాటకాలు ఆకలి'చావులు సంభవిస్తున్నాయని పలు సామాజిక ఆర్థిక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**ఎడారీకరణ ప్రపంచ దేశాలకు సమస్య :** ఎడారీకరణ సమస్య ప్రపంచ దేశాలకు పెద్ద సవాల్ గా పరిణమించింది. మానవుని స్వార్థ పూరిత చర్యలు తప్పిదాలు ప్రకృతి 'వాతావరణ మార్పులు ప్రకృతి విపత్తుల వల్ల భూమి ఉత్పాదకత తగ్గి ఎడారీకరణ పెరిగే ప్రమాదం వుంది. ఈ పరిస్తితి ఇలాగే కొనసాగితే విపత్కర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని 'ఐ'రా'స హెచ్చరించింది.

యూ' ఎన్:సీ'సీ'డీ అంచనాలు

**ఐ'రా'సకు చెందిన యూ'ఎన్ససి:సీ'డీ :** అంచనాల ప్రకారం వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను వ్యవసాయం కొరకు వినియోగించడం నేల' నీరు ' సంరక్షణ చర్యలు ఆశించనంతగ లేక పోవడం పరిమితికి మించి సాగు చేయడం నీటి యాజమాన్యం సక్రమంగా లేకపోవడం భూగర్భ జలాల అపరిమిత వినియోగం ఏడారీకరణకు కారణాలని పేర్కొంది.

**భూమి క్షీణత ఐ'రా'స నివేదిక :** ఏటా 530 కోట్ల టన్నుల సారవంతమైన మట్టి 80లక్షలు టన్నుల వృక్ష పోషకాలు నేల కోల్పోతుంది . భూక్షీణత వల్ల 25 కోట్లమంది ప్రభావిత మౌతున్నారు. ప్రతి యేటా 12 మిలియిన్ హెక్టార్ల భూమిని కోల్పోతున్నాం ప్రపంచ అటవీ విస్తర్ణం 13 మిలియ హెక్టార్ల భూమిని క్షీణిస్తుంది అని ఐ:రాస' నివేదికలో పేర్కొంది.ఈ ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా 1.5 బిలియన్ ప్రజలను ప్రభావితం చేస్తుంది.ప్రపంచం లో వ్యవసాయం కోసం ఉపయోగించే పొడి భూముల్లో 70 శాతం వివిధ కారణాలతో అంతరించి పోతున్నాయి. ఆఫ్రికా ఖండంలో భూమి ఎడారిగా మారడం వల్ల గత 5 ఏళ్ల లో 60 మిలియన్ల మంది ప్రజలు వలస వెల్లుతున్నారు.

**భారత దేశం భూమి క్షీణత :** భారత దేశం భౌగోళిక ప్రాంతం 328 మిలియన్ల హెక్టార్ల లో దాదాపు 97.85మిలియను హెక్టార్ల(29.7 శాతం) భూమి క్షీణతకు గురైంది.రాష్ట్రాలలో కేంద్ర పాలిత ప్రాంతాలలో28 రాష్ట్రాలలో భూమి ఎడారీకరణ అయ్యింది . ఇందులో 23.79 శాతం రాజస్థాన్ 'మహరాష్ట్ర 'గుజరాత్ కర్ణాటక' ఒడిషా' మధ్యప్రదేశ్ తెలంగాణలో ఎక్కువగా వుంది.రోడ్లు' భవనాలు నిర్మాణం 'గనుల తవ్వకం వల్ల వ్యవసాయం చెట్ల పెంపకానికి భూమి లభ్యత తగ్గిపోతుంది . ఎడారీకరణ మరింత పెరిగిందని ఐ'రా'స తమ నివేదికలో తెలిపింది.ఆహార భద్రతకు ముప్పు ఎఢారీకరణ జరగడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆహార సమస్య ఏర్పడి వ్యాధులతో మరణించే వారికంటే ఎక్కువ సంఖ్యలో కరువుతో మరణించే ప్రమాదం వుందని హెచ్చరించింది. కరువు వల్ల మృత్యు వాత పడిన.వారి సంఖ్య అధికంగా వుంది.ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే 200 కోట్ల హెక్టార్ల భూమి సారాన్ని కోల్పోయింది .ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే 360 కోట్ల హెక్టార్ల భూమి ఎడారీకరణ ప్రభావానికి గురైంది 3 వంతు భూమి ఎడారీకరణ ప్రమాదంలో వుంది.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే 10 సం"ల లో మనుషులకు ఆహారం పంటలు పండించదానికి అదనంగా,30 కోట్ల హెక్టార్ల భూమి అవసరం పడుతుందని అంచనా.భూ క్షయం వల్ల 2010 లో ప్రపంచ స్థూల ఉత్పత్తి 10 శాతం తగ్గిందని ఆర్థిక సర్వేలు తెలుపుతున్నాయి.అంతరిక్ష పరిశోధనా సంస్థ అంచనా ప్రకారం 29.32 శాతం భూమి క్షయానికి గురైనట్లు గుర్తించింది. దేశములో 28 రాష్ట్రాలలో భూమి క్షీణత పెద్ద ఎత్తున కొనసాగుతుంది.ఎడారీకరణ పెరిగిపోతుందని ఐ'సి'ఎ'ఆర్ సంస్థ అధ్యయనం ప్రకారం 2013 నాటికి ఎ 'పి 14.35 శాతం తెలంగాణ 31.4 శాతం 'కర్ణాటక 36.24 శాతం భూ భాగం ఎడారీకరణ ముప్పులో ఉన్నట్లు తెలిసింది. ఎ 'పి లోని అనంతరం తెలంగాణ లో నల్లగొండ జిల్లాలో అత్యధిక ఎడారీకరణ జరుగుతున్నట్లు అంచనాలు వున్నాయి.

**ప్రకృతి విధ్వంసాన్ని అరికట్టాలి :** ప్రభుత్వాలు 'ప్రజలు ప్రకృతి విధ్వంసాన్ని అరికట్టాలి. మానవుడు తన స్వార్థం కోసం సహజ వనరులను సద్వినియోగం చేసుకోవాలి. సహజ వనరుల విధ్వంసాన్ని అరికట్టాలి అనేక ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి.ప్రపంచ దేశాల ప్రభుత్వాలు కరువు ఎడారీకరణ అంశాలపట్ల ప్రజలకు అవగాహన చైతన్యం కలిగించడానికి ఐ'రా'స 1994 జూన్ 17 వ తేదీ నుండి ఎడారీకరణ కరువు నివారణ దినోత్సవం నిర్వహిస్తుంది.సుస్థిరాభివృది లక్ష్యంగా అన్ని దేశాలు భూక్షీణత తటస్తీకరణతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఎడారీకరణ నివారణ సమగ్ర చర్ర్యలు కేంద్ర 'రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు 'పౌర సమాజం సమిష్టిగా ఆరోగ్యకరమైన భూమిని నిర్మించాలి.నిరుపయోగ భూములను తిరిగి శశ్య శ్యామలం చెయ్యాలి.సౌర శక్తి పవన శక్తి అందించాలన్న శాస్త్రవేత్తల సూచనల ప్రాతిపదికన కార్యాచరణకు ప్రభుత్వాలు పూనుకోవాలిభూమిని పునరుద్ధరణ వ్యూహాలను అమలుచేస్తే ఆర్థిక పరిస్థితిని మెరుగు పడుతుంది.నూతన ఉద్యోగ కల్పన జరిగి ఆహార భద్రత పెరుగుతుంది.జీవ వైవిధ్యాన్ని పునరుద్ధరించడానికి దోహద పడుతుంది. వాతావరణ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి భవిష్యత్ తరాల వారికి భూమి నివాస యోగ్యం అవుతుంది.అభివృధి చెందుతున్న దేశాలలో ఎదార్రికరణ ముప్పు ఎక్కువ వుంది.ఎదారీకరణ అరికట్టాలంటే వ్యవసాయాన్ని పరిరక్షించాలి. నీటి కాలుష్యము అరికట్టాలి.వాయు కాలులుస్యాన్ని అరికట్టాలి. 8)ప్రకృతి సహజ సంపదను రక్షించాలి. అడవులను నిర్మూలన అరికట్టాలి రసాయన క్షిపణులు వాడకం తగ్గించాలి .యుద్ధాలు జరుగకుండా జాగ్రత్త పడాలి.శరీరాన్ని ఆరోగ్యాన్ని రక్షించు కున్నట్లే ఆహారాన్ని అందించే ప్రకృతి ప్రసాధిత భూమిని రక్షించుకోవాలి.ప్రపంచ దేశాలు రాబోయే దశాబ్దంలో బిలియన్ హెక్టార్ల. భూమిని పునరుద్ధరించాలని ఐ'రా'స పిలుపు నిచ్చింది. సుమారు చైనా దేశ విస్తీర్ణం సమానంగా భూమి పునరుద్ధరిస్తే మానవాళికి పుడుమికి ప్రయోజనం కలుగుతుంది. సమర్థవంతమైన భూమి నిర్వహణ పద్ధతులు పాటించాలి.సేంద్రియ.వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. పంట మార్పిడి విధానం అమలు చెయ్యాలి.వర్షపు నీటి సంరక్షణ ' ఇసుక కంచెలు ' షెల్టర్ బెల్టులు వుడిలాట్స్ విండ్ బ్రేక్స్ .ఉపయోగించి మట్టిని బట్టేస్ చేయడంఎడారులను సంపద సృష్టి కేంద్రాలుగా తీర్చిదిద్దాలి. ఎడారి ప్రాంతాలలో నివసించే ప్రజలకు మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలి.

# "త్యాగానికి ప్రతీక బక్రీద్"

ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది బక్రీద్ పండగ. త్యాగానికీ, బలిదానానికి ప్రతీకయైన బక్రీద్ (ఈద్–ఉల్–జుహా) పండుగ ప్రతి సంవత్సరం జిల్ హజ్ మాసంలో జరుపుకోవడం అనాదిగా ఆనవాయితీగా వస్తున్నది. బక్రీద్ అంటే "బకర్ ఈద్" అని అర్థం. "బకర్" అంటే జంతువని, "ఈద్" అంటే పండుగని అర్థాలు ఉన్నాయి. జంతువును ఖుర్బాని ఇచ్చే పండుగ కాబట్టి దీనిని "ఈదుల్ ఖుర్బాని" అని కూడా అంటారు. మహ్మదీయుల క్యాలెండర్ ప్రకారం జిల్ హజ్ నెలలో బక్రీద్ పండుగ వస్తుంది. ఇస్లామీయ కేలండర్ లో ఈదుల్ అజ్ హా ఒకే దినంలో వచ్చిననూ, గ్రెగేరియన్ కేలండరులో తేదీలు మారుతాయి. దీనికి కారణం ఇస్లామీయ కేలండర్ చంద్ర మాసాన్ని అనుసరించి , గ్రెగేరియన్ కేలండర్ సూర్య మాసాన్ని అనుసరించి ఉంటుంది. చాంద్ర మాన సంవత్సరం, సూర్య మాన సంవత్సరం కంటే దాదాపు పదకొండు రోజులు తక్కువ. ప్రతి సంవత్సరం ఈదుల్ అజ్ హా ప్రపంచం లోని వివిధ ప్రాంతాలలో రెండు గ్రెగేరియన్ కేలండర్ దినములలో సంభవిస్తుంది. దీని కారణం అంతర్జాతీయ దినరేఖ ననుసరించి వివిధ ప్రాంతాలలో చంద్రవంక వేర్వేరు దినాలలో కాన రావడమే. జిల్ హజ్ నెల పదో రోజున ఈ పండుగ జరుపు కుంటారు. మహ్మదీయులు సంవత్సరాన్ని "హిజ్రీ" అంటారు. హిజ్రీ అంటే వలస పోవడం అని అర్థం. మహ్మద్ ప్రవక్త మక్కా నుంచి మదీనాకు తరలి వెళ్లడాన్ని హిజ్రీగా పేర్కొంటారు. ఏటా జిల్ మాసం (హిజ్రీ క్యాలెండర్ ప్రకారం) 9వ రోజు హజ్ (కాబా ప్రదక్షిణం), మరుసటి రోజున అనగా 10వ నాడు బక్రీద్ (ఈద్–ఉల్–జుహా)లో, ముస్లింలు జరుపు కోవడం సాంప్రదాయంగా ఆచరణలో ఉంది. ఇబ్రహీం త్యాగమయ జీవితాన్ని ఆదర్శంగా గొని, మనిషికున్న త్యాగ భావాన్ని సజీవంగా ఉంచేందుకు ఈ పండుగను భక్తి భావంతో జరుపు కుంటారు. హజ్రత్ ఇబ్రహీం అలైహిసలాం, విగ్రహారాధకుడైన అజర్ ఇంటిలో జన్మించాడు. అజర్ విగ్రహాలను తయారు చేసేవాడు మరియు పురోహితుడు కూడా. బాల్యం నుండీ ఇబ్రహీం ఎల్లప్పుడూ సృష్టికర్తయైన అల్లాహ్ గురించే ఆలోచించే వాడు. దైవ సందేశాన్ని అందజేయడంలో భాగంగా, ఇబ్రహీం... ఇరాన్ ను వదిలి సిరియా, పాలస్తీనా, ఈజిప్టు మొదలైన ప్రాంతాలలో పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయనను అల్లాహ్ కఠిన పరీక్షకు గురిచేశారు. తన అర్థాంగియైన హాజరా మరియు కుమారుడైన హజ్రత్ ఇస్మాయిల్ అలైహి సలాం ను, త్రాగునీరు కూడా కరువైన భయంకర నిర్జన ఎడారి ప్రాంతంలో వదిలి పెట్టి, ప్రజలకు దైవ సందేశాన్ని అంద



జేస్తూ ధార్మిక ప్రచార కార్యక్రమాలలో నిమగ్నమై పోవాలని అల్లాహ్ ఆదేశిస్తారు. అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి, ఆయనే తన కుటుంబాన్ని రక్షించగలరనే పరి పూర్ణ విశ్వాసంతో, భార్యా పిల్లలను వదిలేసి దైవ కార్యార్థం వెళతాడు. ఒకరోజు రాత్రి హజ్రత్ ఇబ్రహీం నిద్రలో ఉండగా, లేకలేక కలిగిన తన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్ ను తన స్వహస్తాలతో బలి ఇస్తున్నట్లు కలకంటాడు. దానిని అల్లాహ్ ఆజ్ఞగా భావించి, మరునాడు వంద ఒంటెలను ఖుర్బానీగా సమర్పిస్తాడు. రెండవ రోజు కూడా అదే కలకనగా, తెల్లవారి మరో వంద ఒంటెలను ఖుర్బానీ ఇస్తాడు. ఆరాత్రికూడా అదే కల రావడంతో, అల్లాహ్ తనకిష్టమైన వస్తువునే కోరుతు న్నారని భావించి, తనప్రియాతి ప్రియమైన కుమారుడు ఇస్మాయిల్ ను ఖుర్బానీగా సమర్పించా లనుకుని , ఈ విషయాన్ని ఇస్మాయిల్ లో ప్రస్తావించగా, అందులకై ఇస్మాయిల్ సంతోషంగా అంగీకరిస్తాడు. బలి ఇవ్వడానికై సర్వం సిద్ధమై, ఇస్మాయిల్ ను పడుకో బెట్టి కత్తితో ఖండించ బోగా, అల్లాహ్ అనుమతి లేనందున కత్తి తన కోసే తత్వాన్ని కోల్పోతుంది. వారి భక్తికి మెచ్చిన అల్లాహ్, స్వర్గం నుండి జిబ్రాయిల్ అలైహి సలాం (దేవదూత) ద్వారా ఇస్మాయిల్ స్థానంలో దుంప (గొర్రె)ను ఉంచి, దానిని వారి త్యాగానికి ప్రతీకగా స్వీకరిస్తారు. ఇదే సాంప్రదాయాచరణ ప్రకారం ప్రతి సంవత్సరం ముస్లింలు త్యాగానికి ప్రతీకగా, ఇబ్రహీం త్యాగాన్ని ఆదర్శంగా గొని, బక్రీద్ నాడు గొర్రెపిల్లను బలి ఇవ్వడం జరుగుతున్నది. మనిషిలోని త్యాగభావాన్ని సజీవంగా ఉంచేందుకు, తమకిష్టమైన వస్తువును త్యాగం చేయాలనే అల్లాహ్ ఆదేశానుసారం, ఏటా పండగ సందర్భంగా గొర్రెను బలి ఇవ్వడం ఆచారంగా మారింది. ఖుర్బానీ గురించి దివ్య ఖురాన్ అనుసారం హృదయాల్లో ఉండే త్యాగ భావం, భయభక్తులు మాత్రమే అల్లాహ్ సన్నిధికిచేరుతాయి. ఖుర్బానీ పశువుల రక్తమాంసాలు చేరవు. అలాగే ఖుర్బానీ ఇచ్చే సమయంలో...దీని ప్రాణాలు సర్వం అల్లాహ్, ఇంకా సమయం వచ్చినపుడు అల్లాహ్ ఒప్పందం కోసం, ప్రేమకోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తామని విశ్వాసాన్ని దృఢ పరుచుకుంటారు.బక్రీద్ పండుగను వివిధ దేశాలలో వివిధ పేర్లతో జరుపు కుంటారు.

ఈద్ అల్–కబీర్' : (మొరాకో, అల్జీరియా, ట్యునీషియా, ఈజిప్టు, , లిబియా దేశాలలో) 'ఫస్కా తమొఖార్త్' : (పశ్చిమ ఆఫ్రికా దేశాలలో) 'బబ్బర్ సల్లాహ్' : (నైజీరియాలో) 'సిద్దైనీ' : (సోమాలియా, కెన్యా , ఇథియోపియాలో) 'బడీ ఈద్' లేదా బక్రీద్ : (భారత దేశం, పాకిస్తాన్ లో) 'వలీయా పెరున్నల్' : (కేరళలో) 'ఖుర్బానీ ఈద్' : (బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికాలో) 'పెరునాల్' :(తమిళనాడులో) 'కుర్బాన్ బైరామి' : (టర్కీ, అజర్‌బైజాన్‌లో)" 'కుర్బాన్ బజ్రామ్' : (బోస్నియా , హెర్జెగొవీనా, అల్బేనియా, కొసావో , బల్గేరియాలో) 'కుర్బాన్ బైరమే' : (తాతారిస్తాన్‌లో) 'కుర్బాన్ బైరామ్' : (రష్యాలో) 'కుర్బాన్ ఆయిత్' : (కజకస్తాన్‌లో)బీ 'ఈద్ ఎ ఖోర్బాన్' : (ఇరాన్ , ఆఫ్ఘనిస్తాన్‌లో) 'లోయే అక్తర్' లేదా 'కుర్బానియే అక్తర్' : (పుష్తో భాషీయులు)బీ 'కుర్బాన్ ఈత్' : (చైనా , ఉయ్ ఘుర్ భాషలో)బీ 'ఈదుల్ అద్ హా' (మలేషియా, సింగపూర్, ఇండోనేషియా , బ్రూనై లో) వివిధ పేర్లతో పిలుస్తారు. ముస్లిం సోదరులు జీవితంలో కనీసం ఒక సారి హజ్ యాత్ర చేయడం, విధిగా నిర్ణయించ బడింది. యాత్ర చేయగల వారు, కాబాదాకా వెళ్ళగలిగే స్తోమత గలవారు, ఆయన గృహానికి వెళ్ళి హజ్ చేస్తారు. దీనిని దాసులపై ఆయన కున్న హక్కుగా భావిస్తారు. త్యాగానికి ప్రతీక యైన బక్రీద్ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకుని, ఖుర్బాని మూడు భాగాలుగా చేసి, ఇంటి వారు, బంధువులతో పాటు మూడవ భాగాన్ని పేదలకు పంచి పెడతారు.

– రామకిష్టయ్య సంగనభట్ల

## ఉద్యోగి, పాత్రికేయుడు, రచయిత, పరిశోధకుడు

# తిరుమల రామచంద్ర

సంప్రదాయ కుటుంబంలో జన్మించారు. 13వ ఏటనే కలం పట్టారు. విద్యార్థి దశలో జైలు కెళ్ళారు. సంస్కృతం, హిందీ, తెలుగు భాషల్లో డిగ్రీలు అందుకున్నారు. సుదీర్ఘ కాలం పాత్రికేయునిగా కొనసాగారు. పలువురు ప్రతిభావంతుల్ని ఇంటర్వ్యూ చేశారు. వివిధ పత్రికల్లో వివిధ శీర్షికలు నిర్వహించి తెలుగు భాష, తెలుగు వాడిని చాటి చెప్పడమే కాక ఆధ్యాత్మిక, సాంస్కృతిక విషయాలకు ఆయువుపట్టుగా నిలిచారు. బహు భాషావేత్తగా, పరిశోధకుడిగా, విమర్శకుడిగా, పండితునిగా గుర్తింపు పొంది తెలుగు కీర్తి పతాకాన్ని రెపరెపలాడించారు తిరుమల రామచంద్ర.తిరుమల రామచంద్ర 1913 జూన్ 17న జన్మించారు. అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకా తాడిపత్రికి దగ్గరలోని రాగపల్లి అగ్రహారం వీరి జన్మస్థలం. ఈ అగ్రహారంలోని మాతామహుల ఇంట జన్మించారు. తల్లి జానకమ్మ, తండ్రి శేషాచార్యులు. రామచంద్ర బాల్యం అక్కడే గడిచింది. మాతామహుల ఇంట మగపిల్లలు లేనందున అల్లారుముద్దుగా పెంచారు. ఐదవ ఏట కమలాపురం వెళ్ళారు. అక్కడే విద్యాభ్యాసం మొదలైంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలు అక్కడే పూర్తయ్యాయి. అనంతరం తిరుపతికి వెళ్ళి సంస్కృత కళాశాలలో చదువు కొనసాగించారు. ఎనిమిదేళ్ళ తర్వాత నెల్లూరు సంస్కృత కళాశాలలో కూడా చదివారు. విద్యార్థి దశలోనే సత్యాగ్రహంలో పాల్గొని రాయవెల్లూరు, తిరుచునాపల్లి జైళ్లలో శిక్ష అనుభవించారు. సహాయ నిరాకరణ సభలకు సంస్కృతంలో 'మార్చింగ్ సాంగ్స్' రాశారు. కొన్ని సందర్భాల్లో రోజులు తరబడి అన్నం లేకుండా గడిపారు. సర్దార్ భగత్ సింగ్ తో పాటు మరికొందరు విప్లవకారుల్ని ఉరి తీసిన తర్వాత బ్రిటిష్ అధికారులు బనాయించిన మద్రాసు కుట్ర కేసులో ముద్దాయిగా జైలు శిక్ష అనుభవించారు. 1933లో మదరాసులోని ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో పండితునిగా ఉద్యోగంలో ప్రవేశించారు. అనంతరం లాహోర్ లోని ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీలో పండితునిగా చేరారు. 1938 వరకూ అక్కడ పని చేశారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో హరఉదయ గుమాస్తాగా పని చేశారు. ఆఫ్ఘనిస్తాన్, బెలూచిస్తాన్ లలో పర్యటించారు. ఉద్యోగపర్వం ముగిశాక ఢిల్లీ చేరారు. 1944లో కాన్పూరు నుంచి వెలువడే "డైలీ టెలిగ్రాఫ్" పత్రిక రిపోర్టరుగా చేరి పాత్రికేయ జీవితం ప్రారంభించారు. 1945లో తెలంగాణ పత్రికలో చేరారు. అటు తర్వాత "మీజాన్" దినపత్రిక ఉప సంపాదకునిగా చేరారు. ఆ కాలంలో అడివి బాపిరాజు మీజాన్ పత్రిక సంపాదకునిగా కొనసాగుతున్నారు. వారి వద్ద రామచంద్ర అనేక మెళకువలు నేర్చుకొని పాత్రికేయరంగంలో రాటు దేలారు. 1947లో ఆంధ్రప్రభ దినపత్రికలో చేరి ఉప సంపాదకునిగా దాదాపు 11 ఏళ్ళు పని చేశారు. అప్పటి సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావుతో విభేదించి దాని నుంచి బయట కొచ్చాక ఆంధ్రపత్రికలో చేరారు. ఆంధ్రపత్రిక యాజమాన్యం నిర్వహిస్తున్న "భారతి" సాహిత్య మాసపత్రిక ఉప సంపాదకునిగా బాధ్యతలు నిర్వర్తించారు. దేవరకొండ బాల గంగాధర తిలక్ రాసిన ఒక కథను భారతిలో ప్రచురించనందుకు



యాజమాన్యంతో భేదాభిప్రాయాలు వచ్చి రాజీనామా చేసి బయటకు వచ్చేశారు. అనంతరం ఆంధ్రభూమి దినపత్రికలో చేరారు. అప్పటికి ప్రాచుర్యంలో ఉన్న మూడు తెలుగు పత్రికల్లోనూ పనిచేసిన ఘనుడు రామచంద్ర. 1944 నుంచి 1947 వరకూ మీజాన్ పత్రికలో, 1947 నుంచి 1959 వరకూ ఆంధ్రప్రభలో, 1959 నుంచి 1974 వరకూ ఆంధ్రపత్రిక, భారతి పత్రికల్లో, 1975 నుంచి 1979 వరకూ ఆంధ్రభూములలో పాత్రికేయునిగా బాధ్యతలు నిర్వర్తించిన తిరుమల రామచంద్ర 1979 నుంచి హిందుస్థాన్ సమాచార్ పత్రికలో పని చేశారు. ఆ తర్వాత తిమ్మావఝుల కోదండ రామయ్యతో కలిసి "పరిశోధన" పేరుతో ఒక పత్రికను ప్రారంభించారు. ఇది మదరాసు నుండి ద్విమాసపత్రికగా వెలువడేది. తిరుమల రామచంద్రగారి పాత్రికేయ జీవితం, కలం కదిలింపుల గురించి గర్వంగా చెప్పుకోదగిన విశేషం ఒకటుంది. వారు పత్రికల్లో పనిచేసిన కాలంలో తన మనసును కదిలించిన సంఘటనలు, సందర్భాలు తన పేరుతో ముద్రించలేక పోయేవారు. అలా ముద్రించటం బాధ్యతారాహిత్యం క్రిందకు వచ్చేది. అందుకని తన కలానికి కొత్తపేరు తగిలించుకున్నారు. 'పరిశోధక', 'పరిశీలక', 'ప్రయాణీకుడు', 'ప్రేక్షకుడు', 'తాత', 'భార్య,' 'జిజ్ఞాసువు' లాంటి కలం పేర్లతో పెక్కు వ్యాసాలు రాశారు.పత్రికల్లో బాధ్యతలు నిర్వహిస్తూనే పుస్తక రచనలు కూడా కొనసాగించేవారు. 1950లో ముద్రించబడిన "మన లిపి–పుట్టు పూర్వోత్తరాలు" బహుళ ప్రశంసలు అందుకుంది.లిపి పరిణామ క్రమాన్ని సరళంగా, సవివరంగా ఈ పుస్తకంలో పొందుపరచారు. సుమారు రెండు వేల సంవత్సరాల లిపి పరిణామ క్రమాల వివరణ అద్భుతంగా ఉందని పండితోత్తములు సైతం ప్రశంసల వర్షం కురిపించారు. 1963లో ప్రచురితమైన "నుడి–నానుడి" గ్రంథం ద్వారా నుడికారాల పుట్టు పూర్వోత్తరాలతో పాటు సామెతల అంతరార్థాలను కూడా సవివరంగా అందించారు. భారతిలో ప్రచురితమైన వ్యాసాలను "సాహిత్య సుగతుని స్వగతం' పేరుతో 1969లో ముద్రించారు. ఇవి తిరుమలగారి పరిశోధనా ప్రతిభకు తార్కాణాలని ప్రశంసలందుకున్నది. ఈ గ్రంథం ఆధునిక సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలకు విశ్లేషణాత్మక వివరణ దీనిలో ఉంది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ ఉత్తమ సాహిత్య విమర్శ గ్రంథంగా 1971లో పురస్కారం అందుకుంది. 'సాహితీ సుగతుని స్వగతం'. 1978లో వెలువడిన 'గాథా సప్తశతిలో తెలుగు పదాలు' గ్రంథం తిరుమల వారికి సంస్కృత, ప్రాకృత భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని చెప్పటానికి నిదర్శనమని ఆచార్య వెలముల సిమ్మన్న ప్రశంసించారు. 'తెలుగు పత్రికల సాహిత్య సేవ' గ్రంథంలో దిన, వార, మాస పత్రికల సాహిత్య సేవను వివరించారు. 1987లో విడుదలైన "మూడు వాంగ్మయ శిఖరాలు" గ్రంథంలో మానవల్లి రామకృష్ణ కవి, వేటూరి ప్రభాకర శాస్త్రి, నిడదవోలు వేంకటరావులు భాష, సాహిత్య, విమర్శన రంగాల్లో వారు చేసిన సేవలను వివరించారు. "దక్షిణా గ్రంథ వీరులు", "మరపురాని మనీషి", "హిందువుల పండుగలు–పర్వాలు" లాంటి అపురూప గ్రంథాలు అందించిన రామచంద్ర "ధర్మ దక్ష" పేరుతో బుద్ధుని జీవితచరిత్ర, "శశాంక వాలి" అనే నవల, "నూరేళ్ళ తెలుగు వ్యాసము" లాంటివి కూడా రచించారు. తెలుగు, హిందీ, సంస్కృత భాషల్లో 50 పుస్తకాలకు పైగా వారు రచించారు. వివిధ పత్రికల్లో వివిధ శీర్షికలను నిర్వహించి తన పాండిత్య ప్రతిభను కనబరచారు. తిరుమల రామచంద్రగారి చివరి రచన "హంపీ నుంచి హరప్పా దాకా'. వారి జీవించి ఉన్న కాలంలో ఇది వెలువడలేదు. వారి మరణానంతరం 1997లో ప్రచురితమైంది. 2002 సంవత్సరానికి కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం అందుకుంది. 61 ప్రకరణలతో, 500 పేజీలు ఉన్న ఈ గ్రంథం తన 30 ఏళ్ల వయసు వరకూ ఎదురైనా అనుభవాలు, అనుభూతులతో పొందుపరచబడినది. కలకత్తాలోని నాగరీ ప్రచారిణీ సభ 1976లో సత్కరించి "పత్రికా శిరోమణి" బిరుదు ప్రదానం చేసింది. వారణాసిలోని సంస్కృత విద్యా పీఠం "మహా మహోపాధ్యాయ" బిరుదును అందించింది. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటుతో సత్కరించింది. సుమారు ఏడు దశాబ్దాల పాటు సాహిత్య, సంగీత, నాటక రంగాల్లో కృషి సల్పిన రామచంద్ర మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి సంస్కృతంలో 'విద్వాన్', పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి హిందీలో ప్రభాకర్ అలీఘర్ ఆయుర్వేద విద్యా పీఠం నుంచి "ఆయుర్వేద భూషణ" పట్టాలు అందుకున్న తిరుమల రామచంద్ర 1997 అక్టోబరు 12న స్వర్గస్తులయ్యారు.

– దాసరి ఆళ్వారస్వామి

# దేవునికి తలనీలాలు ఇవ్వడం సంప్రదాయంగా వస్తున్న ఆచారం



తిరుమల దేవునికి కల్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పిస్తారు.శిరోజాలు పాపాలకు నిలయాలని పురాణాలు చెబుతున్నాయి. వాటిని తీసేయడం ద్వారా పాపాలను తొలగించుకుంటాం. గర్భంలో వున్న శిశువు తన తల ద్వారా భూమిపైకి వస్తాడు. శిశువుకు ఉన్న తల వెంట్రుకల్లో పూర్వజన్మకు సంబంధించిన అనేక పాపాలు వుంటాయి. అందుకనే చిన్న వయసులోనే కేశ ఖండన కార్యక్రమం నిర్వహిస్తారు.పాపాలను కలిగి వున్నందునే శిరోజాలను 'శిరోగతాని పాపాని' అంటారు. భగవంతునికి భక్తితో తలనీలాలు సమర్పిస్తామని మొక్కుకుంటాం.ఒకరకంగా చెప్పాలంటే మన శిరస్సును భగవంతునికి అర్పించే బదులు కేశాలను ఇస్తాం. తల వెంట్రుకలను తీయడంపై మహాభారతంలో ఒక సంఘటన వుంది. సైంధవుడని సంహరించేందుకు భీముడు సిద్ధమైన నేపథ్యంలో ధర్మరాజు అతడిని వారిస్తాడు. కౌరవుల సోదరి దుశ్శల భర్త సైంధవుడు. అతన్ని వధించడం ధర్మ సమ్మతం కాదు. అందుకనే తల వెంట్రుకలను తీసేస్తే, తల తీసేసినంత పనవుతుందని వివరిస్తాడు. అప్పుడు సైంధవుడికి గుండు గీస్తారు.తిరుమలలో తల వెంట్రుకలు ఇచ్చే ప్రదేశాన్ని కల్యాణకట్ట అంటారు. మన సంప్రదాయంలో ఎల్లప్పుడూ శుభాన్నే పలకాలని పెద్దలు అంటారు. లిఅందుకనే క్షవరం అనే బదులు కల్యాణం అని పలకాలని జనమేజయుడి సోదరుడైన శతానీకుడు సూచించారు.దీంతో కల్యాణమనే మాట ప్రాచుర్యంలోకి వచ్చింది. కాలక్రమంలో కల్యాణకట్టగా స్థిరపడింది."వేం" అంటే పాపాలు.. "కట" అంటే తొలగించేవాడు. అందుకనే తిరుమల శ్రీనివాసుడిని కలౌ వేంకటనాయక అంటారు. కలియుగంలో పాపాలను తొలగించేది ఆ పురుషోత్తముడే.అందుకనే ఆయన సన్నిధానంలో శిరోజాలను సమర్పించడానికి అంత ప్రాముఖ్యత ఉంది. అది తలనీలాల చరిత్ర.

–సేనాధిపత్యం రమేష్

# వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తాం

## వ్యవసాయ, సహకారం మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెం నాయుడు

**మచిలీపట్నం జూన్ 16 (ఆంధ్రపత్రిక) :** కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తానని, రైతులే దేశానికి వెన్నుముక అని రాష్ట్ర వ్యవసాయ , సహకార మార్కెటింగ్ పశు సంవర్ధక శాఖ మాత్యులు అచ్చెం నాయుడుఅన్నారు. ఆదివారం కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మా రెడ్డి శ్రీనివాసరెడ్డి, తన బృంద సభ్యులతో కలిసి మంత్రి అచ్చెం నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా మంత్రి ఛాంబర్ లో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చెం నాయుడు మాట్లాడుతూ తనకు కేటాయించిన శాఖలకు పూర్తి న్యాయం చేకూరుస్తానని, ప్రజలకు సుపరిపాలన అందిస్తానని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా నని, సహకార మార్కెటింగ్ పశుసంవర్ధక శాఖలకు కూడా న్యాయం చేస్తానని, అన్నారు. కూటమి ప్రభు త్వాన్ని ప్రజలు పూర్తిగా విశ్వసించారు కాబట్టి భారీ మెజారిటీతో తాము విజయం సాధించామని ఈ విజ యం ప్రజలకే అంకితం అని అన్నారు. జనసేన అధ్య క్షులు పవన్ కళ్యాణ్ కూటమి ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషిచేసి విజయం సాధించారని టిడిపి బిజెపి జనసేన ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించి రాష్ట్ర సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రా ష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు కి అభినం దనలు తెలియజేసిన తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సమస్యల పైన పూర్తి అవగాహన ఉన్న అచ్చెం న్నాయుడు కి రైతులకు ఉపయోగపడే శాఖలు రావడం ఆనందంగా ఉందన్నారు. మంత్రిని కలిసిన వారిలో గోపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# సుజనా చౌదరిని కలసిన కొల్లు రవీంద్ర



**విజయవాడ పశ్చిమ, జూన్ 16, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ ఎమ్మెల్యే వై సుజనా చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైన్స్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కలిసారు. అలాగే దుర్గగుడి ఈవో రామారావు కూడ ఎమ్మెల్యే సుజనాను కలసి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి సత్కరించగా వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఈసందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతు ఇంద్ర కీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారికి సేవ చేసే అవకాశం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దుర్గగుడి దివ్య క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. భక్తులకు విస్తృతమైన సదుపాయాలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫోటో 1 : సుజనాచౌదరితో కొల్లు రవీంద్ర

# ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగివుండాలి

## ప్రజా వైద్యశాల ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్ శ్రావణ్‌కుమార్



**విజయవాడ పశ్చిమ, జూన్ 16, (ఆంధ్రపత్రిక) :** సమాజం పట్ల ప్రతి ఒక్కరు ఎంతో కొంత సేవాభావాన్ని కలిగి ఉండాలని ప్రజా వైద్యశాల ఎం.డి డాక్టర్ వి. శ్రవణ్ కుమార్ (బి.ఏ.ఎం.ఎస్) అన్నారు. ఆదివారం ప్రజా వైద్యశాల కబేళా సెంటర్ బ్రాంచ్ లో ఫాదర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిన వెంకట మహేష్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సామాజిక దృక్పథంతో ఎంతో కొంత సమాజానికి సేవ చేయాలన్న లక్ష్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో ఉచిత ఓపితోపాటు, రూ.2500 విలువలు గల బి.ఎం.డీ, బ్లడ్ పర్సంటేజ్ వైద్య పరీక్ష కూడా ఉచితంగా అందించామని చెప్పారు. కాగా ఈ వైద్యశిబిరంలో బీపీ, షుగర్ వ్యాధులకు, స్త్రీల రుతు సమస్యలకు డాక్టర్ రమ్య (ఎం.ఎస్, ఓ.బి.జి) ఆధ్వర్యంలో కన్సల్టేషన్ అందించారు. బియండి పరీక్షలు అనంతరం డాక్టర్. వై. రత్నాకర్ (ఎంఎస్. ఆర్థో) పర్యవేక్షణలో కన్సల్టేషన్ అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యశాల ఆసుపత్రి సిబ్బంది పాల్గొని అవసరమైన వారికి పరీక్షల అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు.

# కోళ్ల వ్యాను ఢీ కొట్టిన కంటైనర్

## వ్యాన్ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో తప్పిన ప్రమాదం

## తెల్లవారుజామున 2.30కి పెడనలో రోడ్డు ప్రమాదం



**పెడన 16 జూన్ (ఆంధ్రపత్రిక) :** కృత్తివెన్ను ఘటన మరవక ముందే పెడనలో మరో రోడ్డు ప్రమాదం. కోళ్ల ను తీసుకుని వస్తున్న వ్యాన్ ను హెడ్లెస్ (రొయ్య తలకాయల వ్యర్థాలు) తీసుకుని వెళుతున్న కంటైనర్ తోట మూల ఆంజనేయ స్వామి గుడి ఢీకొన్నాయి. పెడన టౌన్ నుండి బంటుమిల్లి వైపుకు వెళ్తున్న కోళ్ల వ్యాన్ ను రాంగ్ రూట్లో వచ్చి ఢీకొన్న కంటైనర్. చాకచక్యంగా వాహనాన్ని అదుపు చేసిన కోళ్ల వ్యాన్ డ్రైవర్, అయిన వ్యాన్ ముందుభాగం పాక్షికంగా దెబ్బతినడంతో నిలిచిపోయిన కోళ్ల వ్యాన్. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టము జరగలేదు.

## కృష్ణ జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన

# పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన 16 జూన్ (ఆంధ్రపత్రిక) :** కృష్ణ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్ ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పోలీస్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, ఎంఎల్ఏ కాగిత కృష్ణ ప్రసాద్ కి అభినందనలు తెలియజేశారు.

# మహాకూటమి విజయంతో అన్నదానం

## పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం, (ఇబ్రహీంపట్నం), జూన్ 16: (ఆంధ్రపత్రిక):** ఎన్డీఏ మహాకూటమి విజయోత్సవ వేడుకలు మైలవరం నియోజకవర్గంలో కన్నులపండువగా జరుగుతున్నాయి. మహాకూటమి శ్రేణుల ఆహ్వానాల మేరకు ఈ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొంటున్నారు. ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాదు కి ఘనస్వాగతం లభించింది. పూలను వెదజల్లుతూ ఆయన్ని మహాకూటమి శ్రేణులు స్వాగతించారు. పుష్పగుచ్ఛాలు అందజేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీల కుటుంబ సభ్యులు, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తా

## పశ్చిమ శాసనసభ్యులు సుజనాచౌదరి



**విజయవాడ పశ్చిమ, జూన్ 16, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనాచౌదరి చెప్పారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గం తారాపేట్ మారుతి టాకీస్ రోడ్డు లో గల పెంట్ హౌస్ నందు సుజనా చౌదరి ని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలసి శాలువాతో బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా సుజనాచౌదరి మీడియాతో మాట్లాడుతూ ఇంద్రకీలాద్రి శ్రీఅమ్మవారి ఆశీస్సులతో పశ్చిమ నియోజకవర్గం ప్రజల దీవెనలతో మంచి మెజార్టీతో గెలవడం జరిగిందన్నారు. పశ్చిమలో ప్రతి ఒక్క డివిజన్లో ప్రణాళిక తయారు చేసి వాటర్, రోడ్లు, డ్రైనేజీలు, కొండ ప్రాంతం మెట్లు, కరెంటు తదితర అభివృద్ధిపనులు చేస్తామన్నారు. విద్యా యువతకు ఉద్యోగాలు సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కడ ఏ కొరతా లేకుండా ప్రతి పనిని నెరవేరుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.శివకుమార్ పట్నాయక్, బిజెపి ఎన్టీఆర్ జిల్లా ట్రజరర్ అవ్వారు బుల్లబ్బాయి, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా మీడియా కన్వీనర్ మానేపల్లి మల్లిఖార్జునరావు, టిడిపి సీనియర్ నాయకులు నాగుల్‌మీరా, బిజెపి నాయకులు పైలా సోమినాయుడు, పైలా సతీష్, జనసేన ఆంధ్ర ఎన్నికల కన్వీనర్ బాడిత శంకర్,కార్పొరేటర్ ఉమ్మడి చంటి, తదితరులు పాల్గొని సుజనాచౌదరికి శుభాకాంక్షలు తెలిపారు.

## పాదచారులకు హరివిల్లు ఫౌండేషన్ వారిచే

# మజ్జిగ పంపిణీ



**విజయవాడ పశ్చిమ, జూన్ 16, (ఆంధ్రపత్రిక) :** గత రెండు నెలల నుంచీ ప్రతి ఆదివారం దాహార్తులకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరివిల్లు ఫౌండేషన్ ఈ సంవత్సరానికి ఆఖరి విడతగా ఆదివారం సింగ్ నగర్ లోని పిఅండ్‌టి కాలనీలోని తమ కార్యాలయం రోడ్డు వద్ద ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ వేడి గాలులతో ఇబ్బంది పడుతున్న పాదచారులకు, వాహనచోదకులకు చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.శశికాంత్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా తాము చేస్తున్న ఈ మజ్జిగ పంపిణీకి దాతల నుంచి మంచి సహకారం లభించిందని అన్నారు. అలాగే తమ ఫౌండేషన్ సభ్యులు, సభ్యురాళ్లు కూడా ఎర్రటి ఎండని సైతం లెక్కచేయక ఈ రెండు నెలలు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, వారందరికీ కృతజ్ఞతలు తెలియచేసారు. ఫౌండేషన్ సీనియర్ సభ్యులైన ఎం. బాలసూర్యనారాయణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ తరపున రెండు నెలలుగా నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి వారం షుమారుగా ఆరు వందల లీటర్ల మజ్జిగ పంపిణీ చేశామని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో డిస్పోసబుల్ గ్లాసులను వాడకుండా కేవలం స్టీలు గ్లాసులలోనే ప్రజలకు మజ్జిగను అందజేసామని అన్నారు. మజ్జిగ పంపిణీ ముగింపు కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధానకార్యదర్శి అయిన డా.ఎం. వి. శరత్ కుమార్, సభ్యులు ఎస్ కె.హాబీబ్ బాషా, ఎం.వి.ఎస్.ఎన్. ప్రసాద్,పత్తికాయల లక్ష్మణరావు, షణ్ముక్, సభ్యురాళ్లు ఎం.శ్రీదేవి, ఎం.శోభారాణి, కిరణ్మయి, తదితరులు పాల్గొని తమ సేవలను అందజేశారు.

## కాగిత కృష్ణ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బంటుమిల్లి జడ్పిటిసి



**బంటుమిల్లి 16 జూన్ (ఆంధ్రపత్రిక) ;** పెడన నియోజవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ను నాగేశ్వరావుపేట గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బంటుమిల్లి వైసిపి మండల జడ్పిటిసి మల్లిశెట్టి వెంకటరమణ మరియు వైసిపి మాజీ మండల కన్వీనర్ మల్లిశెట్టి రాజబాబు.

## చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలియజేసిన

# కృష్ణాజిల్లా రైతు సంఘం నాయకులు



**బంటుమిల్లి 16 జూన్ (ఆంధ్రపత్రిక) :** స్థానిక కామ్రేడ్ గుండా బత్తుల ఆంజనేయులు భవనం, బంటుమిల్లి లో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మరియు రైతు సంఘం నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకీ, వారి ప్రభుత్వానికి, భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని, 2022 ను రద్దు చేసినందుకు రైతు సంఘం అభినందనలు తెలియజేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం పెట్టుబడి సాయం రైతుకు 20వేల రూపాయలు ఇస్తానని ఫైల్ పై సంతకం చేయడం జరిగింది, ఆ 20 వేల రూపాయలతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6000 కలుపుకుని 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఈ సంవత్సరం సార్వ సీజన్ ప్రారంభమైన సందర్భంలో ఆర్బికేల ద్వారా నాణ్యమైన వరి విత్తనాలు, జింక్ సల్ఫేట్ 50% రాయితీపై రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని, గత సంవత్సరం మీ చౌంగ్ తుఫాన్ నష్టపరిహారం సంబంధించి ఇన్పుట్ సబ్సిడీ రైతులకు అందరికీ పడలేదని, ఇంకా అందని రైతులకు నేరుగా అందించాలని, గత కొన్ని సంవత్సరాల నుండి కృష్ణాజిల్లాలో డ్రైనేజీ తీవ్ర సమస్యగా ఉంది, కాలువలు పూడికలు తీయకపోవటం వలన అధిక వర్షాలు పడినప్పుడు, తుఫాన్ వచ్చిన సందర్భాల్లో వరి పంటలు, ఇతర పంటలు ప్రారంభ దశ నుండి పంట చేతికి వచ్చేవరకు, రైతులకు , కౌలు రైతులకు పంట నష్టం జరుగుతుంది .దీనివల్ల రైతాంగం కోలుకోలేని ఇబ్బంది పరిస్థితులుఏర్పడుతున్నాయి. కావున నూతన ప్రభుత్వం, అధికారులు స్పందించి ఈ మురుగు కాలువల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు , అలాగే 20 20 సంవత్సరం, ఏప్రిల్ నెలలో కురిసిన భారీ వర్షాలకు ,వడగండ్ల వానకు బంటుమిల్లి ,కృత్తివెన్ను మండలాల్లో దాదాపు 4500 మంది రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయలు నష్టం ప్రకటించడం జరిగింది. ఆ మొత్తం సి ఎ ఫ్ ఎంఎస్ లో (%జఖీమీ% ) ఉందని , అప్పుడే సంబంధిత వ్యవసాయ అధికారులు రైతుల వద్ద నుండి అక్విటిన్స్ కూడా తీసుకోవడం జరిగింది,ఆ నష్టపరిహారము ఈరోజుకి రైతులకు అందలేదు .కావున నూతన ప్రభుత్వం ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ సందర్భంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసు అజయ్ ఘోష్ ,రై తు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన రావు , రైతు నాయకులు గౌరిశెట్టి వెంకటేశ్వరరావు లు ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈ రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వెంట్రపాటి శ్యామసుందర్, జన్యావుల కన్నారావు పాల్గొన్నారు.

# సుజనాచౌదరికి సత్కారం



**విజయవాడ పశ్చిమ, జూన్ 16, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరిని కలసిన శ్రీ నగరాల సీతారామ స్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన అధ్యక్ష కార్యదర్శులు లింగిపిల్లి అప్పారావు, మరుపిళ్ల హనుమంతరావు ఆయనను శాలువతో సత్కరించారు. తీర్థప్రసాదాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో మరుపిళ్ల వెంకట అప్పారావు , మన్నెం పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనవిజ్ఞానవేదిక తిరువూరు వైద్య శిబిరానికి విశేష స్పందన

## వెయ్యి మంది రోగులకు వైద్య పరీక్షలు



**తిరువూరు జూన్ 16 (ఆంధ్రపత్రిక) ;** జనవిజ్ఞాన వేదిక, తిరువూరు ఆధ్వర్యంలో నాగార్జున పాఠశాలలో ఆదివారం జరిగిన రెగ్యులర్ వైద్య శిబిరానికి1000 మంది హాజరయ్యారు..ఈ వైద్య శిబిరం ప్రారంభమై ఆదివారానికి 11 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కేవలం మందులపై మాత్రమే ఆధారపడకుండా సరైన ఆహార నియమాలు పాటిస్తూ,వ్యాయామం చేస్తేనే బి.పి,షుగర్ లు అదుపులో ఉంటాయని, వరి అన్నాన్ని ఒక్క పూటకే పరిమితం చేసి,తృణ ధాన్యాలను వినియోగించాలని తెలియచేసారు..ఈ వైద్య శిబిరం లో డా.రాజేశ్వరి, డా.రామ కోటేశ్వరరావు, డా.రవీంద్ర ,వాలంటీర్ లుగా వాహినీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్త లు పాల్గొన్నారు.

# ఫాదర్స్ డే సందర్భంగా బ్యాగుల పంపిణీ



**నూజివీడు, జూన్ 16, (ఆంధ్రపత్రిక) :** నూజివీడు పట్టణంలో రామారావు లక్ష్మి సేవ ట్రస్ట్ ఫౌదర్ తిరివీధి కృష్ణ ఆదివారం చిన్నారి విద్యార్థులకు బ్యాగులను వితరణగా అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో తిరివీధి కృష్ణ స్పందిస్తూ చిన్నారి విద్యార్థులకు బ్యాగులను వితరణగా అందించటం అభినందనీయమన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా తన తండ్రి రామారావు జ్ఞాపకార్థం నిరుపేదలైన చిన్నారులకు బ్యాగులను అందించడం ప్రశంసనీయమన్నారు.రేపు సోమవారం నాడు కొంత మంది పిల్లలు ఇస్తాము తెలిపారు ఇలాగే ప్రతి ఒక్కరూ స్పందించి పేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

# అశేష సంఖ్యలో కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**వేమవరం గుడ్లవల్లేరు మండలం జూన్ 16 (ఆంధ్రపత్రిక) ;** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. అమ్మవారిని 20,000 మంది భక్తులు దర్శించుకొని, అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకొన్నారు. కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యము కలగకుండా దర్శనం చేసుకోడానికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



## ఆదివారం కురిసిన వర్షానికి విజయవాడ నగరంలో

# జలమయమైన రోడ్లు













ఆంధ్రపత్రిక ఫోటోలు : సి.హెచ్.విజయభాస్కర్

### దివ్యాంగుల్లో ఉన్నత విద్యావంతులకు

# ఉద్యోగాలు కల్పించాలి

**జనవాణిలో చెప్పినట్లుగా దివ్యాంగుల కమిటీలు వేయాలి**

**2016 దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలి**

**బాపట్ల నియోజకవర్గ దివ్యాంగుల జన సైనికుల కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి**





**బాపట్ల, జూన్ 16 (ఆంధ్రపత్రిక) :** దివ్యాంగుల్లో ఉన్నత విద్యావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని బాపట్ల నియోజకవర్గ దివ్యాంగుల జన సైనికుల కార్యదర్శి కోకి .రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదివిన దివ్యాంగులు సుమారు రెండున్నర లక్షల మంది ఉన్నారని తెలిపారు. వారి అర్హతలు బట్టి ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించాలని కోరారు. 2016 దివ్యాంగుల హక్కు చట్టం ప్రకారం డిగ్రీ చదివిన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు అందించే మూడు శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు అందించాలన్నారు. 2022 జులై 10 వ తేదీ విజయవాడలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగులకు చేయాల్సిన .. వారికి కావాల్సిన అవసరాలను పవన్ కళ్యాణ్ కు వివరించడం జరిగింది అన్నారు. దీనిపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సభా ముఖంగా స్పందించి మాట్లాడారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ పరంగా దివ్యాంగుల కమిటీలు ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని హామీ ఇచ్చారని రాజశేఖర్ రెడ్డి చెప్పారు. జనసేన పాలసీ విధానాల్లో కమిటీలు వేసినప్పుడు. దివ్యాంగుల కమిటీలు వేసి అందులో మెంబర్‌గా తనను తీసుకుంటా మన్నారని తెలిపారు. అలాగే 2023 జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దివ్యాంగుల్లో చాలామంది ఎంటర్ ప్రెన్యూయర్స్ ఉన్నారన్నారు. జనవాణి కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి అనే ఒక దివ్యాంగుడిని కలిశాను. మహా బ్రిలియంట్ అబ్బాయి, ఎన్నో ఆలోచనలతో ఉన్నాడు. అలాంటి కుర్రవాళ్ళకి ఏదో మీకు దివ్యాంగుల పెన్షన్ ఇస్తాము అని కాకుండా.. మంచి ఎంటర్ ప్రెన్యూయర్స్‌గా పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో దివ్యాంగులు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఆయా సందర్భాల్లో జనసే న అధినేత పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగా జనసేన పార్టీ తరపున దివ్యాంగుల కమిటీలు వేయాలన్నారు. ప్రస్తుతం జనసేన పార్టీ ప్రభుత్వంలో ఉన్నందున, డిప్యూటీ సీఎం హెూదాలో పవన్ కళ్యాణ్ ఉ న్నారు. పలు మంత్రిత్వ శాఖలు ఆయన పరిధిలో ఉన్నాయి. అందరికీ సహాయం చేసే పదవిలో ఉన్నందున, దివ్యాంగులకు ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యోగాలు ఇప్పించాలన్నారు. అలాగే స్కిల్ డెవలప్మెంట్ అందించి దివ్యాంగుల్లోని నైపుణ్యాలను గుర్తించి మంచి ఎంటర్ ప్రెన్యూయర్‌లుగా చేయాలని కోరారు. రానున్న భవిష్యత్తు కాలంలో గ్రామీణ ప్రాంతం, పట్టణాలలో ఉండే దివ్యాంగులందరికీ సమీకరించి వారి అర్హతలు బట్టి కమిటీలు వేయాలన్నారు. ఆదరణ కోల్పోయిన దివ్యాంగులకు ఈ ప్రభుత్వంలో తగిన ఆదరణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతము తాను ఒక ఎన్జీవో సంస్థలో ప్రీస్కూల్ ట్రైనర్ గా అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలకు, ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి రెండు తరగతుల ఉపాధ్యాయులకు ట్రైనర్ గా వ్యవహరిస్తున్నాను అన్నారు.

### సోషల్ మీడియాపై

# నిరంతర నిఘా



**బాపట్ల, జూన్ 16 (ఆంధ్రపత్రిక) :** సోషల్ మీడియా పై నిరంతర నిఘా ఉంటుందని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఆదివారం ఒక ప్రకటన ద్వారా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అధా సందర్భంగా సోమవారం ముస్లిం సోదరులు జరుపుకొను బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపు కోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. సర్వ మత సమ్మేళ న మైన భారతదేశంలో అన్ని మతాల ఆచారాలను, సంప్రదాయాలను గౌరవించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేశామని, సోషల్ మీడియాపై నిఘా ఉంచడమైనదని, ఆకతాయి చేష్టలతో సోషల్ మీడియాలో వదంతులను ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. అన్నీ మతాలు ఒక్కటేనని, ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించు కుంటూ, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లిం సోదరులను కోరారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల, జూన్ 16 (ఆంధ్రపత్రిక) :** సమతా, మమతల సమ్మిళితాన్ని చాటి చెప్పే బక్రీద్ పర్వదిన సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే వేగేశననరేంద్ర వర్మ. త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాము. సన్మార్గంలో నడిపించే పవిత్ర ఖురాన్ అందించిన సూత్రాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరుతూ.. మహత్తరమైన త్యాగం నుండి ఆవిష్కృతమైన బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిభకు ప్రోత్సాహం : యుటిఎఫ్ కర్లపాలెం



**కర్లపాలెం, జూన్ 16 (ఆంధ్రపత్రిక):** ప్రతిభ ప్రోత్సహించటం వలన వారిలో మరింత ప్రతిభ కనిపిస్తుందని బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారిఎం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రతిభను కనపరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కర్లపాలెం యుటిఎఫ్ శాఖ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బివి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా వెంకటే శ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వైవినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలి అన్నారు. ఇందులో భాగంగా మండల ప్రథమగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ రెహాన్, మండల ద్వితీయ స్థానం పొందిన యాజలి ఉన్నత పాఠశాల రేవంత్ కుమార్, మండల తృతీయ స్థానం పొందిన వై సిరికి ప్రోత్సాహంగా కాలేజీ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ శాఖ ప్రతినిధులు ఇ.పోలీసు రావు సిహెచ్ ప్రభాకర్, కె సతీష్ కుమార్, బి శ్రీనివాసరావు, సిహెచ్ అజయ్ కుమార్, జి శ్రీనివాసరావు తదితరులుపాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న చంద్రబాబు



**ఐరాల జూన్,16 (ఆంధ్రపత్రిక):** కాణిపాకం ఐరాల మండలం కాణిపాకం ఇచ్చిన మాట నిలబెట్టుకో వడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాటి ఎవరూ లేరని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ, పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్, అమలు చేస్తూ సంతకం చేశారని కాణిపాకం పారిశ్రామికవేత్త చిట్టి బాబు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు . వృద్ధులు దివ్యాంగులకు పెన్షన్ పెంపును పై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకం చేశారని మరికొన్ని పథకాలు త్వరలో అమలు చేస్తారని తెలిపారు రానున్న ఐదేళ్లలో ఎన్ డి ఏ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి పదంలో నడిపిస్తారన్నారు.

## స్వామివారి సేవలో ప్రముఖులు

**ఐరాల, జూన్ 16 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నీ దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి. సుమలత, జస్టిస్ ఎస్. హరీష్ కుమార్, జస్టిస్ అశోక్ ఎస్ కినాగి, స్వామివారిని వేరు వేరుగా దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేగా బివి గెలుపు హర్షనీయం



**ఎమ్మిగనూరు, జూన్ 16 (ఆంధ్రపత్రిక):** నియోజకవర్గం ఎమ్మెల్యేగా బివి జయ నాగేశ్వర రెడ్డి గెలుపు హర్షనీయమని సమతా సైనిక్ దళ్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు సి. రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం నందు సమతా సైనిక్ దళ్ నాయకులు రాయలసీమ జిల్లా అధ్యక్షులు సి. రంగయ్య. మల్లేష్. పరమేష్. బలరాం లుఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి కి పూలమాలలు వేసి పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు బివి అన్నారు. ప్రజల కోరిక నెరవేరింది ప్రజలు చిరకాలంగా ఆశీస్సులు పొందాలన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మిగనూరు జిల్లాలో టాప్ సిటీగా అభివృద్ధి చెందుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. బి వి మాట్లాడుతూ మీ కష్టం మాటల్లో చెప్పలేదని మిమ్మల్ని ఎప్పటికి మర్చిపోలేనన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనకవీడు నాగప్ప రాజోలప్ప చిన్న రంగన్న, గంజిల్లా చిన్న రంగన్న ఈరన్న నరసప్ప కుమార్ వీరేష్ తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

### 101 ఒక్క టెంకాయలు కొట్టి

## మొక్కులు తీర్చుకున్న జనసేన నాయకులు



**ఐరాల, జూన్ 16 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని శ్రీ వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి వారి నీ జనసేన నాయకులు దర్శించుకొని స్వామివారి మొక్కులను చెల్లించారు. వారు మాట్లాడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్, పలమనేరులో అమర్నాథ్ రెడ్డి,తిరుపతిలో ఆరని శ్రీనివాసులు విజయం సాధించడంతో జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఆదివారం మొక్కులు చెల్లించారు. 101 టెంకాయలు కొట్టి స్వామివారి దర్శనం చేసుకున్నారు. పూజ ప్రభాకర్ ,రాజ్ కుమార్, మహేష్, హరి, వినోద్ ,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాలకృష్ణమూర్తికి సన్మానం



**కర్లపాలెం జూన్ 16,(ఆంధ్రపత్రిక):** కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తిని ఆలయ కమిటీ సభ్యులు మద్దిబోయిన విజయ నాగరాజు,పమిడి శ్రీనివాసరావు (చిలక) మద్దిబోయిన తిరుపతయ్యలు ఘనంగా సన్మానించారు. ఆలయ నిర్మాణానికి డాక్టర్ బాలకృష్ణమూర్తి సహాయ సహకారాలు అందించారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెరా ఏసుబాబు ,షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

### ఆరని శ్రీనివాసులని కలిసిన

## ఐరాల జనసేన నాయకులు



**ఐరాల, జూన్ 16 (ఆంధ్రపత్రిక):** తిరుపతి ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఐరాల జనసేన పార్టీ నాయకులు. ఆదివారం తిరుపతి ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు స్వగృహం నందు ఐరాల మండలం వేదగిరి పంచాయతీకి చెందిన నాయకులు ఆయనను శాలువాతో పూల గుచ్ఛంతో సత్కరించి గౌరవప్రదంగా మాట్లాడుతూ తిరుపతి ప్రజలకు సేవ చేస్తారని తిరుపతిని మరింత అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కార్యక్రమాలు చేపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల వాసు రాయల్, జన సైనికులు కకే చంద్ర, పోలంపల్లి చిరంజీవి, వినయ్ పోకల, భరత్ పోలంపల్లి ,ఢిల్లీ ప్రసాద్ తదితరులు కలిసారు.

### పార్థసారథి తోటలో

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చౌడేపల్లి,జూన్16(ఆంధ్రపత్రిక) :** 60 పదులు దాటిన వారంతా ఒక్కచోట చేరుకున్నారు...రారా పోరా అంటూ బాల్యాన్ని గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు... ఆర్కెస్ట్రాలో అందరూ కలిసి పాటలతో దుమ్మురేపారు... చిన్ననాటి గురుతులను జ్ఞప్తికి తెచ్చుకొని అన్నీ మరిచి మనసారా నవ్వుకున్నారు... ఈ ఆహ్లాదకర వాతావరణానికి దొరబావి వద్ద పార్థసారథి తోట వేదిక అయింది. స్థానిక ఉన్నత పాఠశాలలో 1979-80 పూర్వపు విద్యార్థులు అందరూ కలుసుకున్నారు. అందరూ వారి వారి రంగాలలో నిష్ణాతులుగా ఉంటూ వారి స్థాయిని మరిచి అరె ఒరేయ్ అంటూ ఆప్యాయంగా రోజంతా గడిపారు. రాష్ట్రము నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అన్ని పనులు వదులుకొని ఆత్మీయ సమ్మేళనానికి పరుగున వచ్చారు. తాము చదివిన పాఠశాల తర్వాత జరిగిన పరిణామాలను ఒకరికొకరు కూర్చుని నెమరు వేసుకున్నారు. సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకొని వయసును మరచి రోజంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఈశ్వర్, సత్యనారాయణ, ఏ వి సుబ్రహ్మణ్యం, పార్థసారథి, ఆర్ ఎల్ శివ శంకర్ రెడ్డి, రాధాపతి, మల్లికార్జున్ రెడ్డి వెంకట్ రెడ్డి రమేష్, 1979-80 పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

### నూతన సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకొని

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-ఉప్పర (సగర) పుత్రులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవంలో..**

**-మాజీ మంత్రి పల్లె,డిఈఓ మీనాక్షి**



**హిందూపురం, జూన్ 16 (ఆంధ్రపత్రిక):** హిందూపురం డివిజన్ శ్రీ భగీరథ ఎడ్యుకేషనల్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలోని ఉప్పర (సగర) విద్యార్థినీ, విద్యార్థులు 2024 మార్చి నెలలో పదవ తరగతిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 375 మార్కుల పైబడి, ఇంటర్మీడియట్ నందు 700 పైబడిన మార్కులతో వుత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం ఆదివారం స్థానిక సప్తగిరి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా డిఇఓ మీనాక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యకు మించిన సంపద లేదని విద్యతో దేన్నైనా సాధించవచ్చుని అన్నారు. నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. తల్లిదండ్రులను, గురువులను, సమాజంలోని పెద్దలను గౌరవించాలని తెలిపారు. విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించి సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, నగదును బహుకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆదినారాయణ,అనంతపురం శారద, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, సప్తగిరి కళాశాల ఎక్స్ సిఈఓ ఈశ్వరరెడ్డి, మహంతిష్,రాజశేఖర్, కార్యదర్శి ఎల్ఐసి వెంకటేశులు, ట్రెజరర్ పైడేటీ రామాంజినేయులు, కిష్టప్ప, నాగప్ప, జాయింట్ సెక్రటరీ శ్రీరాములు, నాగముని, నాగరాజు, నర్సింహారెడ్డి , ఈశ్వరప్ప,తిమ్మగానిపల్లి రామస్వామి, టీచర్ అశ్వర్తప్ప,గోపాల్, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు డివిజన్ పరిధిలోని సగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మాను సొంతంటిగా మార్చుకొన్న గత ప్రభుత్వం

**ఎమ్మిగనూరు, జూన్ 16 (ఆంధ్రపత్రిక):** సాధికారత మహిళా సంఘాల పొదుపు మెప్మా శాఖను సొంతంటిగా మార్చుకుని గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా అవినీతి కార్యక్రమాలు చేసుకొనే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో మెప్మా పొదుపు మహిళా సంఘాల సభ్యులకు మెప్మా అధికారులకు సమావేశం నిర్వహించారు అందులో భాగంగా ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి గత ప్రభుత్వం చేసినటువంటి మహిళా సాధికారత కార్యక్రమాలపై మెప్మా అధికారులను విచారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెప్మా అధికారులు సరియైన సమాధానం సరిగా పూర్తి స్థాయిలో చెప్ప లేక పోయారు. ప్రజలు సంబంధించి. మహిళలు సంబంధించి రూపాయ కూడ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా బివి జయ నాగేశ్వర రెడ్డి జవాబుదారి తనంగా మహిళలు దగ్గర నుంచి రాబట్టాలన్నారు. టిఎస్ పి దగ్గర దాదాపు 20 లక్షలు మార్టు కోసం తీసుకొన్నామని గత పభుత్వం మారిందని కాకమ్మ కబుర్లు చెప్పే పరిస్థితికి ఏర్పడిందన్నారు. వెంటనే గ్రూపులు సంబంధించిన చెక్కులను వెనక్కి ఇవ్వడం జరిగిందన్నారు. మహిళా సాధికారతను అచ్చున్నత ప్రాముఖ్యతను ప్రతి పక్షంలో వున్నప్పుడు చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రతి మాటను రానున్న రోజుల్లో అద్భుతంగా ఎమ్మిగనూరు మున్సిపాలిటీని ఆదర్శంగా రాష్ట్రంలో తన తండ్రి బివి మోహన్ రెడ్డి గ్రేట్ వన్ ముస్సుపాలిటిగా తీర్చిదిద్దు తానన్నారు. 2014 సంవత్సరంలో ఎమ్మెల్యేగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు అద్భుతంగా మున్సిపాలిటీని తీసుకుపోవడం జరిగిందన్నారు. రానున్న కొన్ని నెలల్లో మళ్లీ గాడి తప్పిన మున్సిపాలిటీనీ రాష్ట్రంలో నెంబర్ వన్ గా తీసుకెళ్లిందు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డిఈఈ మనోహర్ రెడ్డి. ఏఈ. మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

# ఉచిత బస్సు: ముమ్మర కసరత్తు

**విజయవాడ, జూన్ 16 (ఆంధ్రపత్రిక):**ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే ఎన్నికల హామీని అమల్లోకి తెచ్చే దిశగా ఏపీలోని టీడీపీ ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ స్కీం ఎప్పుడెప్పుడు ప్రారంభం అవు తుందా అని రాష్ట్ర మహిళలు ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మోడల్‌లోనే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం రెడీ అవుతోంది. ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణ స్కీం అమలుపై అధ్యయన నివేదికను రెడీ చేయమని ఆదేశాలు ఇచ్చారు. స్కీం అమలుకు సంబంధించిన విధివిధానాలతో ఆ కమిటీ త్వరలోనే ఒక నివేదికను సీఎంకు సమర్పించనుంది. నివేదిక అందాక.. జులై 1 నుంచి ఏపీలో ఉచిత బస్సు ప్రయాణ స్కీంను అమలు చేసేందుకు టీడీపీ సర్కారు సమాయత్తం అవుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై మరో రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నాయి.

ఏపీ రవాణాశాఖ మంత్రిగా బాధ్య తలు చేపట్టిన రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. "ఉచిత బస్సు ప్రయా ణ స్కీంపై అధికారులు అతి త్వరలోనే నివేదికను అందివ్వనున్నారు. తర్వాత దీని అమలుపై కసరత్తు ప్రారంభమవుతుంది. చంద్రబా బుకు చెడ్డపేరు తీసుకువచ్చేలా మేం పనిచేయం. ఆయనకు మంచిపేరు తెచ్చేలా పనిచేస్తాం" అని తెలిపారు.

# భక్తుల లోటుపాట్లు సరిచేస్తాం

**తిరుమల, జూన్ 16 (ఆంధ్రపత్రిక):**టీటీడీ కార్యనిర్వహణాధికారిగా జె.శ్యామలరావు ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో టీటీడీ ఇఒ(ఎఫ్ఏసి) ఏవి ధర్మారెడ్డి నుండి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఇఓ తన సతీమణితో కలిసి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం రంగనాయకుల మండ పంలో వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత జేఈఓ వీరబ్రహ్మం ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజే శారు. కాగా, తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ ముందుగా శ్రీ వరాహ స్వామివారిని ఇఓ దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుం ఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించారు. తిరుమల హైందవ దేవాలయాన్ని ప్రతి నిత్యం 70-80 వేల మంది భక్తులు శ్రీ వేంకటేశ్వ స్వామి వారిని దర్శించుకుంటారు. ఈ దేవస్థా నానికి కార్యనిర్వహణాధికారిగా రావడం నా అదృష్టమని ఆదివారం టిటిడి నూతన ఇఓగా బాధ్యత లు చేపట్టిన జె.శ్యామలరావు తెలిపా రు. సాయంత్రం 4 గంటలకు తిరుమల శ్రీపద్మావతి అతిథి గృహం లో ఇఓ విలేకరుల సమావేశం నిర్వహించారు. భక్తుల లోటుపాట్లు గ్రహించి, సమన్వయంతో పనిచేస్తానని ఇఓ అన్నారు. తనను టిటిడి ఇఓగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సూచన మేరకు టిటిడి ఉద్యోగులతో సమన్వయం చేసుకొని కార్యాచరణ రూపొందిస్తానని, మీడియా మిత్రుల సలహాలు కూడా స్వీకరిస్తానని తెలిపారు. కాగా తిరుమల కొండ గత ప్రభుత్వంలో భ్రష్టు పట్టిందని, ప్రక్షాళన అవసరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారణ అనంతరం తిరుమల సందర్శించినప్పుడు మీడియా సమావేశంలో చెప్పారని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఇఓ సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి ఆదేశానుసారం తిరుమల ప్రక్షాళనకు కృషి చేస్తానని, ఆదివారం ప్రమాణం చేసి టిటిడి ఇఓగా బాధ్యతలు చేపట్టానని, ముఖ్యమంత్రి సలహా మేరకు తిరుమల అభివృద్ధికి కృషి చేస్తానని ఇఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో జెఇఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్, టిటిడికి చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిపిఆర్ఓ డాక్టర్ రవి, ఉపకార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.

## నీట్ వివాదంపై స్పందించిన కేంద్ర మంత్రి ప్రదాన్

### కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ స్పష్టం



**భువనేశ్వర్, జూన్ 16:** 'నీట్'పేపర్ లీక్ వ్యవహారంలో ఒకవేళ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) అధికారులది తప్పని తేలితే వదిలేది లేదని కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ స్పష్టం చేశారు. ఆదివారం(జూన్16) ఒడిశాలోని సంబల్‌పూర్‌లో ఈ విషయమై ఆయ న మీడియాతో మాట్లాడారు. 'పేపర్‌లీక్‌కు సంబంధించి రెండు చోట్ల అక్రమాలు వెలుగుచూశాయి. ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని పేరెంట్స్, తల్లిదండ్రులకు హామీ ఇస్తున్నా. ఇందు లో ఎంత పెద్దస్థాయి అధికారులున్నప్పటికీ వదిలేది లేదు. ఎన్‌టీఏలో చాలా మార్పులు చేయాల్సి ఉంది. బిహార్ ఆర్థిక నేరాల విభాగం తొమ్మిది మంది నీట్ అభ్యర్థులకు పేపర్‌లీక్ కేసులో నోటీసులిచ్చింది. వారిని విచారణకోసం పిలిచాం'అని ప్రదాన్ తెలిపారు.

## ఆర్బీఐకి అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ, జూన్ 16:** భారతీయ రిజర్వ్ బ్యాంక్‌కు అంతర్జాతీయ అవార్డ్ లభించింది. లండన్‌కు చెందిన పబ్లిషింగ్ హౌస్ 'సెంట్రల్ బ్యాంకింగ్' నుంచి రిస్క్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డును అందుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది. రిస్క్ కల్చర్, అవగాహనను మెరుగుపరిచినందుకు బెస్ట్ రిస్క్ మేనేజర్ అవార్డు లభించిందని ఆర్బీఐ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విటర్) ద్వారా తెలియజేసింది. ఆర్బీఐ తరఫున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోరంజన్ మిశ్రా ఈ అవార్డును అందుకున్నారు. గత కొంత కాలంగా ఆర్బీఐ దూకుడుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. కస్టమర్లకు సేవల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా బ్యాంకుల్ని విడిచిపెట్టట్లేదు. చర్యలు తీసుకుంటూనే ఉంది. అదే సమయంలో రిస్క్‌ల గురించి ఖాతాదారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తోంది.

## డిప్యూటీ సీఎంగా ఈ నెల 19న బాధ్యతలు స్వీకరించనున్న పవన్ కళ్యాణ్



**విజయవాడ, జూన్ 16 (ఆంధ్రపత్రిక):**ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయం సాధించారు. పిఠాపురం నుంచి పోటీ చేసి అఖండ మెజారిటీతో గెలిచిన పవన కళ్యాణ్ రీసెంట్‌గా ఏపీ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. కాగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఈ నెల 19వ తేదీన (బుధవారం) పదవి బాధ్యతలను స్వీకరించనున్నారు. ఇక పవన్ కళ్యాణ్ కు పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల బాధ్యతలు కేటాయించిన సంగతి విదితమే

## నేడు పోలవరం ప్రాజెక్టు సందర్శన

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాట్లను పరిశీలించిన తర్వాత అధికారులతో మంత్రి సమీక్షించారు. నిర్మాణ పనుల్లో ప్రతి అంశాన్ని చంద్రబాబు పరిశీలిస్తారని, అనంతరం అధికారులతో సమీక్షిస్తారని రామానాయుడు వెల్లడించారు. ఐటీడీఏ పీవో సూర్య తేజ, జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఇతర శాఖ అధికారులు పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకుని అధికారులకు సీఎం పర్యటన నేపథ్యంలో పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం మొదటిసారి పోలవరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేస్తున్న నేపథ్యంలో.. పర్యటనకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రాజెక్టు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేసి ఆదివారం ట్రయల్ రన్ నిర్వహించారు.

## దేశ రాజధానిలో నీటి సంక్షోభం

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించింది. ఈ నేపథ్యంలో దిల్లీ జల మంత్రిత్వశాఖ కీలక చర్యలకు ఉపక్రమించింది. నగరానికి వచ్చే ప్రధాన పైపులైన్లకు పహారా కాయాలని విజ్ఞప్తి చేస్తూ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. "యమునా నదికి ప్రవాహం తగ్గింది. రోజుకు 70 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత ఏర్పడుతోంది. దీంతో నగరంలోని చాలా ప్రాంతాలు తీవ్ర ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. ప్రతి నీటిబొట్టు విలువైంది. దాని పంపిణీ వ్యవస్థ ను రక్షించుకోవాలి" అని కమిషనర్‌కు రాసిన లేఖలో దిల్లీ మంత్రి ఆతిశీ పేర్కొన్నారు. నగరానికి నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ల వద్ద దిల్లీ జల్ బోర్డు ఇప్పటికే గస్తీ బృందాలను ఏర్పాటు చేసిందన్నారు. నగరానికి నీటిని పంపిణీ చేసే ప్రధాన పైపులైన్లలో అనేక చోట్ల బోల్టులను తొలగించడంతో లీకేజీలు ఏర్పడుతున్నట్లు గుర్తించామని మంత్రి ఆతిశీ పేర్కొన్నారు. వీటి వెనక ఏదో దురుద్దేశం లేదా విధ్వంసం ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నగరానికి వచ్చే నీటి పైపులను ట్యాంపరింగ్ చేయకుండా రక్షించేందుకు 15 రోజులపాటు గస్తీ నిర్వహించాలని పోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. లేదంటే తాజా సంక్షోభం మరింత తీవ్రతరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మరో రెండు రోజుల్లో పీఎం కిసాన్ డబ్బులు



**న్యూఢిల్లీ,జూన్ 16:**కేంద్రంలో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరింది. ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో గతంలో ప్రవేశ పెట్టిన పథకాలను కొనసాగించాలని నిర్ణయించు కుంది. ఇందులో భాగంగా వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొ చ్చిన కిసాన్ సమ్మాన్ నిధి కింద నిధులను మరో రెండు రోజుల్లో జమ చేయ నుంది. ప్రధాని నరేంద్ర మోదీ సైతం మొదటి సంతకం ఈ పథకం ఫైల్ మీదనే చేశారు. **ప్రతి రైతు అకౌంట్‌లో రూ. 6వేలు:** పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ప్రతి రైతు ఖాతాల్లో రూ. 6వేలు అందించనుంది. ఈ నగదును ఏడాదిలో మూడు విడుతల్లో జమ చేయనుంది. ఇందులో భాగంగా ఈ నెల 18న పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఇప్పటికే 16 విడతలుగా నగదు జమ చేసిన ప్రభుత్వం.. ఈసారి 17వ విడత నిధులను విడుదల చేస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2019 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టింది. రైతులకు పెద్దపీట వేస్తూ ఇప్పటివరకు 16 విడతలుగా నగదు జమ చేసింది.



## విజయవాడలో సమావేశం నిర్వహించిన ఏపీకి ప్రత్యేక హోదా సాధన సమితి నేతలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి

ఆంధ్రపత్రిక ఫొటోలు సీహెచ్.విజయభాస్కర్

### ఏపీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డినీ

## కలిసిన కాణిపాకం ఈవో వెంకటేశు



**ఐరాల జూన్, 16 (ఆంధ్రపత్రిక):**చిత్తూరు జిల్లా ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణధికారి వెంకటేశు, ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరులోని వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసి వేద పండితులచే ఆశీర్వాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు, వేదపడులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెర్రరిజంపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

అమిత్ షా అధ్యక్షతన ఆదివారం ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఉగ్రవాదం అణచివేతను వేగవంతం చేయడానికి ఆయన మార్గదర్శకాలు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 29 నుంచి అమర్నాథ్ యాత్ర ప్రారంభంకానుంది. లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొననున్న నేపథ్యంలో అక్కడ తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా అమిత్ షా సమీక్ష నిర్వహించినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సరిహద్దుల్లో బలగాల మోహరింపు, చొరబాటు యత్నాలు తిప్పికొట్టడం, ఉగ్రవాద నిర్మూలనా కార్యకలాపాలపై షా అధికారులతో చర్చించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే జమ్మూకశ్మీర్లో వరుస ఉగ్రదాడులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. అక్కడి పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ.. హోం మంత్రి అమిత్ షా, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్, జమ్మూ-కశ్మీర్ ఎల్జీ మనోజ్‌సిన్హాలతో ఇటీవల సమీక్ష జరిపారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదం నిర్మూలనకు పూర్తిస్థాయిలో శక్తిసామర్థ్యాలను వినియోగించాలని ప్రధాని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు చర్యలను ముమ్మరం చేయనున్నారు. నిన్న అమిత్ షా అధ్యక్షత జరిగిన సమావేశంలో అజిత్ డోబాల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం రోజునే యాత్రికులే లక్ష్యంగా పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడి సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తొయిబాకు ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించుకుంది. భవిష్యత్తులో మరిన్ని దాడులకు పాల్పడతామని హెచ్చరించింది.

## భాగస్వామ్య పార్టీల సాయంతో ప్రధాని పదవి

(మొదటిపేజీ తరువాయి)

నేను చివరిసారి కోయంబత్తూరు వచ్చినప్పుడు నా పర్యటన దేశవ్యాప్తంగా ట్రెండ్ అయింది. మోదీ తమిళనాడుకు 8 సార్లు పర్యటించి పొందిన ఇమేజ్‌ను కోయంబత్తూరులో రాహుల్ గాంధీ నాకు కేవలం ఒక స్వీట్ బ్యాక్స్ ఇచ్చి ముక్కలు చేశారు. నేను కోయంబత్తూరులో ఉన్న సమయంలో తమిళనాడుకు వచ్చిన రాహుల్ నాకు స్వీట్ బాక్స్ ఇచ్చారు. సోదరుడు రాహుల్ గాంధీ నాపై చూపిన ప్రేమను ఎప్పటికీ మర్చిపోను" అని స్టాలిన్ అన్నారు. నరేంద్ర మోదీ బీజేపీ సొంతబలంతో ప్రధానమంత్రి కాలేదని, భాగస్వామ్య పార్టీల సాయంతో ప్రధాని అయ్యారని ఎద్దేవా చేశారు. భాగస్వామ్య పార్టీల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం మోదీ ఫెయిల్యూర్‌కు నిదర్శనం అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి సాధించిన విజయం సాధారణమే అయినప్పటికీ.. మోదీని సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేకుండా చేయటంలో 'చారిత్రాత్మక విజయంగా మారిందని అన్నారు. తమిళనాడు, పుదుచ్చేరిలో మొత్తం 40 స్థానాల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమి విజయం సాధించిందన్నారు. అయితే బీజేపీ రాజ్యాంగాన్ని మార్చుతామని చెప్పిందని, ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి 41వ విజయం సాధించిందని తెలిపారు. ఇదే విజయాన్ని 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం రిపీట్ చేస్తామని స్టాలిన్ ధీమా వ్యక్తం చేశారు.

## ఈవీఎంలపై సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్ 16:** ప్రముఖ బిలియనీర్ ఎలోన్ మస్క్ ఈవీఎంలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల భద్రతను ప్రశ్నిస్తూ ఎలోన్ మస్క్ చర్చకు తెర లేపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లను రద్దు చేయాలని పిలుపునిచ్చారు. మానవులు, లేదా ఏఐ ద్వారా ఈవీఎంలను హ్యాక్ చేసే ప్రమాదం చాలా తక్కువ స్థాయిలో ఉన్నప్పటికి వాటి పర్యవసానాలు భారీ స్థాయిలో ఉంటాయని ట్వీట్‌లో పేర్కొన్నారు. భారత్‌లో ఈవీఎంల పనితీరుపై అనుమానాలు తలెత్తుతున్న తరుణంలో మస్క్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరోక్షంగా స్పందించారు. దేశంలోని ఈవీఎంలను'బ్లాక్ బాక్స్'అని అభివర్ణించారు. ముంబై నార్త్ వెస్ట్ లోక్‌సభ స్థానం ఫలితాలపై దుమారం రేపిన వార్తా కథనాల్నిఉదహరిస్తూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. 'భారత్‌లో ఈవీఎంలు ఒక బ్లాక్ బాక్స్. వాటిని పరిశీలించడానికి ఎవరికీ అనుమతి లేదు. మా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతున్నాయి'అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. సంస్థల్లో జవాబుదారీతనం లోపించినప్పుడు ప్రజాస్వామ్యం బూటకంగా మారుతుంది. మోసానికి గురవుతుందన్నారు. ముంబై నార్త్ వెస్ట్ లోక్‌సభలో గెలిచిన అభ్యర్థి బంధువులు ఈవీఎంలకు కనెక్ట్ చేసిన ఫోన్‌ను ఉపయోగిస్తున్నారంటూ వచ్చిన కథనాల్ని ట్వీట్ చేశారు. ముంబై నార్త్ వెస్ట్ లోక్‌సభ శివసేన ఎంపీ రవీంద్ర వైకర్ లోక్‌సభ ఎన్నికల్లో 48 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఇప్పుడు ఆయన గెలుపుపై వివాదం నెలకొంది. అందుకు జూన్ 4న రెస్కో పోలింగ్ కౌంటింగ్ సెంటర్ బయట ఎంపీ రవీంద్ర వైకర్ బావ మంగేష్ పన్వాల్కర్ ఫోన్ వినియోగించారు. ఆ ఫోన్ వినియోగించడం వల్లే రవీంద్ర వైకర్ 48 ఓట్ల తేడాతో గెలుపొందారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కౌంటింగ్ సెంటర్‌లో ఉన్న ఈవీఎం మెషిన్‌కు మంగేష్ పన్వాల్కర్‌కు ఫోన్‌కు మధ్య కనెక్టివిటీ ఉందని, ఫోన్‌లో ఓటీపీ సాయంతో కౌంటింగ్ సెంటర్‌లో ఉన్న ఈవీఎం మెషిన్ ఓపెన్ అయ్యేలా టెక్నాలజీని వినియోగించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. మంగేష్ ఫన్వాల్కర్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిజానిజాలు తెలుసుకునేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఈవీఎంలను నిషేధించాలంటూ మస్క్ చేసిన వ్యాఖ్యలపై మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. భారత్‌లోని ఈవీఎంల తయారీ చాలా కట్టుదిట్టంగా ఉంటుంది. వాటిని ఎవరు కనెక్ట్ చేయలేరు. కనెక్టివిటీ లేదు, బ్లూటూత్, వైఫై,ఇంటర్నెట్‌ను వినియోగించలేరని అన్నారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై రాళ్ళ దాడి

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో జోగి రమేష్ ఇంట్లో ఎవరు లేరు. అప్పటికే దాడి చేసే ప్రమాదం ఉండటంతో మాజీ మంత్రి ఇంటి ముందు ఇబ్రహీంపట్నం పోలీసులు ఇనుప ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేశారు.జోగి రమేష్ కుటుంబ సభ్యులు ఇంట్లో లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. జోగి రమేష్ ఇంటిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక వైసీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## త్యాగాన్ని పెంచడమే బక్రీద్

**విజయవాడ, జూన్ 16 (ఆంధ్రపత్రిక):**బక్రీద్ సందర్భంగా పేదలకు ఆహార వితరణ చేస్తానని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం బక్రీద్ సందర్భంగా ముస్లింలకు సీఎం చంద్రబా బు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'త్యాగగుణాన్ని ప్రబోదించే బక్రీద్ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి అని ప్రజల్లో స్వార్థం, రాగద్వేషాలు ఉండకూడదు. మానవుల్లో త్యాగనిరతిని పెంచడమే బక్రీద్ ఉద్దేశం. సమైక్యత, సమానత్వం గురించి ప్రతిఒక్కరూ ఆలోచించాలి.' అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటా

(మొదటిపేజీ తరువాయి)

భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆదివారం ఉండవల్లిలోని నివాసంలో 'ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. డీఎస్సీ-2008, జీవో నెం.39 ప్రకారం ఎంటీఎస్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 2,193 మందిని క్రమబద్ధీకరించాలని ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో లోకేశ్ను కలిసి విన్నవించారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ సక్రమంగా చెల్లించనందున తన పాలిటెక్నిక్ సర్టిఫికెట్లను నూజివీడు కళాశాల నుంచి ఇప్పించాలని జగదీశ్ అనే విద్యార్థి కోరారు. ఆచార్య నాగార్జున యూనివర్సి టీలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సేవలను 62 ఏళ్ల వరకు కొనసాగించాలని సిబ్బంది కోరారు. నులకపేట ఎంపీయూపీ ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి విద్యా బోధనకు అనుమతి ఇవ్వాలని పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఐదు నెలల తన మేనల్లుడికి వైద్యసాయం అందించాలని మంగళగిరికి చెందిన షేక్ నజీనా వేడుకున్నారు. ఆయా సమస్యలను విన్న లోకేశ్.. పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు.

## భారీ డీల్

(మొదటిపేజీ తరువాయి)

ఏడాది ఐటీ దిగ్గజం డాన్స్‌కే బ్యాంక్ నుంచి 454 మిలియన్ డాలర్ల కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ డీల్ కారణంగా చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, పోలాండ్, స్వీడన్, అమెరికా దేశాల్లో ఐకియాలో 350 ఉద్యోగాలపై ప్రభావం పడనుంది. ఈ ఉద్యోగులు ఇన్ఫోసిస్‌కు మారనున్నారు. కోల్డ్ కాలింగ్, కొన్ని ప్రారంభ కనెక్షన్లతో ప్రారంభమై వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముగిసిన మూడేళ్ల సుదీర్ఘ, సంతృప్తికరమైన ప్రయాణం అని ఇన్ఫోసిస్ కొందరు ఎంపిక చేసిన ఉద్యోగులకు పంపిన ఈ-మెయిల్స్‌లో పేర్కొంది.

## త్వరలో రాజధాని పునర్నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

పునర్నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. 15 రోజుల్లో అధ్యయనం చేసి టౌమౌ బౌండ్ నిర్ణయిస్తాం. పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని నిర్మాణం చేస్తాం. రాజధాని తొలి దశ పనులకు రూ.48 వేల కోట్లు ఖర్చవుతాయి. మూడు దశల్లో రూ.లక్ష కోట్ల ఖర్చు అవుతుంది. రాజధానిలో రోడ్ల ధ్వంసం, చోరీలపై చర్యలు తీసుకుంటాం. దీనిపై కమిటీ వేసి విచారణ జరిపిస్తాం" అని తెలిపారు.

## వానలే వానలు

**విశాఖపట్నం, జూన్ 16 (ఆంధ్రపత్రిక):**రుతుపవనాల ఉత్తర పరిమితి ఇప్పుడు నవ్‌సారి, జల్గావ్, అమరావతి, చంద్రాపూర్, బీజాపూర్, సుక్మా, మల్కన్‌గిరి, విజయనగరం, ఇస్లాంపూర్ గుండా కొనసా గుతోంది. నైరుతి రుతుపవనాలు తదుపరి 4-5 రోజులలో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కోస్తాంధ్రా, వాయువ్య బంగాళాఖాతం, గంగా పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలు, ఉప హిమాలయప్రాంతం, పశ్చిమ బెంగాల్‌లోని మిగిలిన భాగాలు, బీహార్‌లోని కొన్ని ప్రాంతాలలో మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. సముద్ర మట్టానికి సగటున 3.1 కి.మీ.. అలాగే 7.6 కి.మీ మధ్య నైరుతికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీద ఉపరితల అవర్తనం ఉంది. సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ,5.8 కి.మీ మధ్య రాయలసీమ నుండి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా మధ్య బంగాళాఖాతం వరకు గల ద్రోణి ఇప్పుడు బలహీనపడినది. - రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు:ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు యానాం: నేడు: తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురుగాలులు గంటకు 30-40 కిమీ వేగంతో వీచే అవకాశం ఉంది.

## అన్నా క్యాంటీన్ల ప్రారంభానికి కసరత్తు

**విజయవాడ,జూన్ 16(ఆంధపత్రిక):**ఏపీ ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపడుతూనే వెంటనే అమలు చేయాల్సిన అయిదు హామీల పైన సంతకాలు చేసారు. అందులో భాగంగా అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోంది. ప్రారంభ ముహూర్తాన్ని మంత్రి నారాయణ వెల్లడించారు. అదే విధంగా క్యాంటీన్ల నిర్వహణ.. పదార్థాల ధరలను ఖరారు చేసారు. మూడు వారాల్లోప్రారంభం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మంత్రి నారాయణ తొలిగా అన్నా క్యాంటీన్ల పైన సమీక్ష చేసారు. గతంలో 203 అన్నకాంటీన్‌లకు అనుమతి ఇచ్చామని, 19 మినహా అన్ని అప్పట్లో అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. అన్న క్యాంటీన్‌లు రిపేర్ చేసి ఎస్టిమేషన్ ఇవ్వమని అధికారులకు చెప్పామన్నారు. గతంలో అన్న క్యాంటీన్‌లు ఇస్కాన్‌కు ఇచ్చామని, బ్రేక్ ఫాస్ట్‌కు, లంచ్, డిన్నర్‌కు 73 రూపాయలు ఖర్చు అవుతుందని, దీనిలో ఇస్కాన్ వాళ్ళకు 58 రూపాయలు ప్రభుత్వం ఇచ్చిందని మంత్రి నారాయణ తెలిపారు. వంద క్యాంటీన్లు అన్న క్యాంటీన్‌లో రోజు 2 లక్షల 20 వేలమంది తినేవారని, 4 కోట్ల 60 లక్షల 31 వేల 600 ప్లేట్‌లు గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ ద్వారా అందించామన్నారు. రద్దీ ఎక్కువగా వుండే మార్కెట్‌లు, పరిశ్రమలు వుండే చోట వీటిని ఏర్పాటు చేశామని తెలిపారు. రూరల్ ఏరియాలో 150 క్యాంటీన్‌లు ఇవ్వాలని కూడా అప్పట్లో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. అన్న క్యాంటీన్‌లు 15 రోజుల్లో ప్రారంభించాలని అధికారులను అడిగానని, అందుకు అధికారులు 21 రోజుల సమయం పడుతుందని చెప్పారని మంత్రి నారాయణ అన్నారు. అన్న క్యాంటీన్లు ఉన్న సచివాలయాలు తిరిగి అన్న క్యాంటీన్‌లకు ఇస్తామన్నారు.



# ప్రజల అకాంక్షల మేరకు పాలన అందిస్తాం

## రాష్ట్ర మంత్రి : కొలుసు పార్థసారది

## మంత్రికి బ్రహ్మరదం పడుతూ భారీ ర్యాలీ

నూజివీడు జూన్ 16 (ఆంధ్రపత్రిక) : ప్రజల ఆకాంక్షల మేరకు పాలన అందిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. హనుమాన్ జంక్షన్ లోని అభయాంజనేయ స్వామి ని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మంత్రివర్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రివర్యులు వేద ఆశీర్వచనం చేసి, అభయాంజనేయస్వామి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలు ఘనవిజయాన్ని అందించారని, వారి అవసరాలకు అనుగుణంగా, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషిచేస్తానని, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతీ పేదవాడికి అందిస్తామన్నారు. అనంతరం హనుమాన్ జంక్షన్ నుండి నూజివీడు వరకు అభిమానుల విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్నారు. విజయోత్సవ ర్యాలీ లో సీతారాం పురం, మీర్జాపురం, గొల్లపల్లి, తుక్కులూరు మీదుగా నూజివీడు చేరుకున్నారు. అన్ని గ్రామాల వద్ద ప్రజలు పెద్దఎత్తున రోడ్ల పైకి వచ్చి మంత్రి పై పూల జల్లులు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతీ గ్రామ ప్రధాన కూడలిలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు గజమాలలతో మంత్రిని సన్మానించారు. ప్రజలు చూపిన అభిమానంతో మంత్రి తడిసి ముద్దయ్యారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు, పెదపాడు, నూజివీడు మండలాల కూటమి పార్టీ నాయకులు దయాల రాజేశ్వరరావు, చలమల శెట్టి రమేష్ బాబు, సుంకర సుభాష్ చంద్రబోస్, అట్లూరి శ్రీనివాసరావు, వేమూరి శ్రీనివాసరావు, నూతక్కి వేణు, అక్కినేని చందు, లింగం కిషోర్, దేవినేని డెలరామ్, అట్లూరి రమేష్, మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ శుభాకాంక్షలు

### మాగుంట



ఒంగోలు, జూన్ 16 (ఆంధ్రపత్రిక) : ఇస్లాం ధర్మ శాస్త్రం ప్రకారం దురాచారాలను, బడుగు మరియు బల హీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి ధర్మ సంస్థాపన కోసం మరియు పేదల ఉద్ధరణకు యుగపురుషుడు అబ్రజత్ ఇబ్రహీం జీవితాంతం చేసిన త్యాగాలకు ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొంటారు. పేదలకు దానధర్మాలు చేయాలనే గొప్ప ధ్యేయంతో ఏర్పాటుచేసిన పండుగ బక్రీద్ పండుగ. ముస్లింలకు ముఖ్యమైన పండుగలలో రెండవది బక్రీద్. పేదలకు దానధర్మాలతో– భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ ప్రకాశం జిల్లా ముస్లిం సోదరులకు మరియు ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను.

## బహుళత్వం, ఏకత్వభావన

# హిందూమత జీవనాడి



గవర్నర్‌పేట, జూన్ 16 (ఆంధ్రపత్రిక) : బహుళత్వం, ఏకత్వభావన హిందూమతానికి జీవనాడి అనే భావనను పరిరక్షించేందుకు విద్వేషం, అసమానతలపై స్వామీజీలతో హిందూమత సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకర స్వామి అన్నారు. ఈనెల 19వ తేదీన హైదరాబాద్లో జరిగే హిందూమతం సమ్మేళనం కార్యక్రమంలో జైభారత్ పబ్లికేషన్స్ ప్రచురించిన అందరికీ శ్రీహరే అంతరాత్మ పుస్తకా విష్కరణకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం లెనిన్ సెంటర్‌లోని ఓం శ్రీషిర్డినాగసాయిబాబా మం దిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో విశాల భావన కలిగిన హిందూమతాన్ని ఒక సంకుచిత చట్రంలో ఇరికించేందుకు కొన్ని మతో న్మాద సంస్థలు, వ్యక్తులు నిరంతరం ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాగసాయి బాబా మందిరం వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వా మి హిందూ మతం వివిధ విశ్వాసాలు, జీవన విధానాల సహజీవనంతో కూడిన ఒక విశాలమైన వ్యవస్థ అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్ర మంలో జైభారత్ జాతీయ అధికార ప్రతినిధి ఖది జ్ఞాసి యోద మల్లిఖార్జున, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఖదిజ్ఞాసి యోధ సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన

# యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్

**- పేపర్-1కు 49.22 శాతం, పేపర్-2కు 48.88 శాతం హాజరు**

**- అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ఎస్.డిల్లీరావు అభినందనలు**





విజయవాడ జూన్ 16 (ఆంధ్రపత్రిక) : ఎన్‌టీఆర్ జిల్లాలోని విజయవాడలో ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)– సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మొత్తం 11,112 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా విజయవాడలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా కలెక్టర్ డిల్లీరావు ఎస్ఆర్ఆర్, సేవీఆర్ బాలికల కళాశాల, బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షలను ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేకంగా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు మొత్తం 11,112 మంది అభ్యర్థులకు గాను ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు జరిగిన పేపర్–1కు 5,469 మంది (49.22 %), మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు జరిగిన పేపర్–2కు 5,431 మంది (48.88%) హాజరయ్యారు. పరీక్షలను సజావుగా నిర్వహించడంలో భాగస్వాములైన సూపర్‌వైజర్లు, సహాయ సూపర్వైజర్లు, రూట్ అధికారులు తదితరులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, జీవీఎంసీ, ఆర్టీసీ తదితర విభాగాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.





## అమ్మవారిని దర్శించుకున్న

# ప్రముఖులు



శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, జూన్ 16 (ఆంధ్రపత్రిక) : శ్రీ అమ్మవారి ఆలయమునకు గౌరవనీయులైన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతుల వారు, రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రివర్యులు పి.నారాయణ, కుటుంబసభ్యులతో కలసి విచ్చేసిన గౌరవనీయులైన రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రివర్యులు సత్యాకుమార్ యాదవ్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేసినారు. అనంతరం శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కె.ఎస్ రామరావు గౌరవ మంత్రివర్యులకు అమ్మవారి **'శ్రీ కనకదుర్గప్రభ వైభవం'** పుస్తకం ను అందజేశారు.









**ఆదివారం విజయవాడలో జరిగిన**

**యూపీపీఎస్సీ పరీక్షలకు అభ్యర్థులు హాజరయ్యారు**

ఆంధ్రపత్రిక ఫోటోలు : సి.హెచ్.విజయభాస్కర్

## ముస్లిం సోదర సోదరీమణులకు

# బక్రీద్ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



విజయవాడ జూన్ 16(ఆంధ్రపత్రిక): భక్తిభావం, కరుణ, ఐక్యత, త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు భక్తితో జరుపుకొని అల్లా ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. అల్లా ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి పథంలో పయణించేలా ముస్లిం సోదర సోదరీమణులు ప్రార్ధన చేయాలని కలెక్టర్ డిల్లీరావు ఆకాంక్షించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com